# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 139, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -31 - జూలై - 2025


## యూఎస్‌తో కీలక ట్రేడ్ డీల్..
## 15 శాతం సుంకాలకు ఈయూ అంగీకారం

యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లేయన్, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలకమైన ట్రేడ్ డీల్ జరిగింది.



యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లేయన్, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలకమైన ట్రేడ్ డీల్ జరిగింది. యూరప్ నుంచి వచ్చే దిగుమతులపై మిగతా 2లో

## చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి

చైనా ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు.



చైనా ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత మిగతా 2లో

## థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధం ఆపింది నేనే

థాయ్‌లాండ్ - కాంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే.



థాయ్‌లాండ్ - కాంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా ప్రెసిడెంట్ మిగతా 2లో

## ఆంక్షలతో జననేత
## జగన్‌ను అడ్డుకోలేరు



- వైఎస్ జగన్ పర్యటనపై అడుగడుగునా ఆంక్షలు పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు.
- “ఎల్లుండి వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనకు రానున్నారు.
- అక్రమంగా అరెస్టయిన కాకాణిని పరామర్శించనున్నారు మిగతా 2లో

## విశాఖలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్
# ఏర్పాటు చేయండి

**భారత్ లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలి**

**సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణ**

**దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం**

రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం

మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

ఈ పర్యటనలో భాగంగా వివిధ కంపెనీలు, ప్రవాస భారతీయులతో విడివిడిగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్చలు జరుపుతున్నారు.

ఈ చర్చలు సఫలం కావడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంపెనీలు ఆసక్తి చూపుతున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటు సిద్ధం అయింది.

దీంతో ఇరు వర్గాల అధికారుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా వివిధ కంపెనీలు, ప్రవాస భారతీయులతో విడివిడిగా సీఎం చంద్రబాబు, మంత్రి మిగతా 2లో

ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా.. టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.




## గతంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు
## విదేశాల్లో విహార యాత్రలు చేశారు




- సింగపూర్ లో సీఎం చంద్రబాబు బృందం పర్యటన
- రాష్ట్రం కోసం చంద్రబాబు, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్న మంత్రి స్వామి
- చంద్రబాబు అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారని వెల్లడి
- జగన్ ఐదేళ్లలో సైకిల్ ట్యూబ్ కంపెనీ కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా

## ఏనుగుల సంచారంపై
## వాట్సప్ గ్రూపుల ద్వారా అప్రమత్తం చేయాలి

**చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు**

ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి

నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగు గుంపుల సంచారంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు.

అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే.



అమరావతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగు గుంపుల సంచారంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే.పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి. మిగతా 2లో

## పహల్గామ్ ఉగ్రదాడి బాధ్యత ఎవరిది?
## ఎవరైనా రాజీనామా చేశారా?



లోక్ సభలో రెండోరోజు పహల్గామ్ ఉగ్రదాడి , ఆపరేషన్ సిందూర్ పై చర్చ వాడివేడిగా జరుగుతోంది.జమ్మూకశ్మీర్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెప్పుడటాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.

అక్కడ పరిస్థితులు అంతా నార్మల్గా ఉంటే ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు.

లోక్ సభలో రెండోరోజు పహల్గామ్ ఉగ్రదాడి , ఆపరేషన్ సిందూర్ పై మిగతా 2లో

## ఏం జరిగినా యాప్‌లో
# అప్‌లోడ్ చేయండి

**తప్పుచేసిన వారికి సినిమా చూపిస్తా..!**

ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెడ్‌బుక్ తీసుకొచ్చిన నారా లోకేష్.. తప్పుచేసినవారిని వదిలేది లేదంటూ హెచ్చరిస్తూ వచ్చారు.

ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..ఏ కేసులు పెట్టినా.. అది రెడ్‌బుక్ ప్రకారమే జరుగుతోందని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు వైసీపీ నేతలు.



ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెడ్‌బుక్ తీసుకొచ్చిన నారా లోకేష్.. తప్పుచేసినవారిని వదిలేది లేదంటూ హెచ్చరిస్తూ వచ్చారు.. మిగతా 2లో

## యంగ్ ఇండియాకు
## 25 ఎకరాలు ఉండాల్సిందే



- వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు
- కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా మిగతా 2లో

## బీసీ బిల్లు సాధన కోసం
# 72 గంటల దీక్ష చేస్తా

**ఆర్టీసీ లాభాల్లో ఉందా.. మరి రిటైర్డ్ కార్మికుల కష్టాలేంటి**

**బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష**

బీసీ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 తేదీల్లో దీక్ష చేస్తానన్న కవిత

ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు దీక్ష అంటూ ప్రకటన

బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష

బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు.

బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్లు చెప్పారు.

బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని

ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు.

ఆర్టీసీని తమ మాతృ సంస్థగా భావించి దశాబ్దాల పాటు ఆ సంస్థకు సేవలందించిన కార్మికులు పదవీ విరమణ తర్వాత అష్టకష్టాలు పడుతున్నారు

డ్యూటీ దిగిపోయి ఏండ్లు గడుస్తున్నా.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడంతో గౌరవప్రదమైన జీవితం గడపలేకపోతున్నారు.

2017 వేతన సవరణకు సంబంధించిన ఏరియర్స్ పెండింగ్‌లో ఉండటం వల్ల దుర్భర జీవితం గడుపుతున్నారు. ఈ క్రమంలోనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఇటీవల రాష్ట్రంలోని పలు డిపోల ఎదుట ఆందోళన బాట పట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.



బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు మిగతా 2లో

## పార్టీ పెద్దలతో భేటీ
## తర్వాత క్లారిటీ ఇస్తా



- గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు.
- ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేనిపోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మిగతా 2లో

## యూఎస్‌తో కీలక ట్రేడ్ డీల్..
## 15 శాతం సుంకాలకు ఈయూ అంగీకారం

15 శాతం సుంకాలు విధించేలా ఈ ఒప్పందం చేసుకున్నారు.ఆగస్టు 1లోగా యూరప్, యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందం జరగకపోతే 30 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ కొన్నిరోజుల క్రితం హెచ్చరించారు.ఈ క్రమంలోనే తాజాగా దీన్ని 15 శాతానికి తగ్గించుకొని యూరోపియన్ యూనియన్, యూఎస్ మధ్య ఒప్పందం కుదిరింది. అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్, ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు, కెమికల్స్, సెమీకండక్టర్ సామగ్రి వంటి కొన్ని వ్యూహాత్మక వస్తువులపై సుంకాలు వేయకూడదని ఇరుదేశాలు అంగీకరించినట్లు ఉర్సులా తెలిపారు. ఈ లిస్టులో మరికొన్ని వస్తువులు జతచేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.అలాగే యూఎస్ నుంచి ఈయూ ఏకంగా 750 బిలియన్ డాలర్ల విలువైన సహజ వాయువు, ఆయిల్, న్యూక్లియర్ ఇంధనం కొనుగోలు చేయనుంది. రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, యూఎస్‌లో అదనంగా 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కూడా తాము అంగీకరించినట్లు ఉర్సులా తెలియజేశారు.

## చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి

ప్రాంతాలకు తరలిపోయారు.రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈక్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందినవారే 17వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొంతమంది ప్రజలు అక్కడే చిక్కుకుపోయారు. నదుల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో దిగువన ఉండే ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు హెచ్చరించారు.పెద్దఎత్తున కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు దెబ్బతినడంతో.. పలు ప్రాంతాలు చీకటిమయమయ్యాయి. హెబీలోని లువాన్‌పింగ్ కౌంటీ సరిహద్దుల్లో పలు కార్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ భారీ వర్షాలు, వరదలు తీవ్రమైన నష్టాన్ని కలిగించాయని చైనా ప్రధానమంత్రి లి క్వియాంగ్ పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధం ఆపింది నేనే

డోనాల్డ్ ట్రంప్‘ట్రూత్ సోషల్’లో పోస్ట్ చేయడం తీవ్ర చర్చకు దారితీసింది.థాయ్‌లాండ్, కాంబోడియాల ప్రధానులైన హున్ మనెట్, ఫుమ్తామ్ వీచయాచైతో తానూ స్వయంగా మాట్లాడాను అని, తన జోక్యం వల్లే ఇరు దేశాలు సీజ్‌ఫైర్ ప్రకటించాయని పేర్కొన్నారు. గత భారత్-పాక్. ఇజ్రాయెల్-ఇరాన్ తోసహా గత ఆరునెలల్లో ఎన్నో యుద్ధాలు ఆపానని, ప్రెసిడెంట్ ఆఫ్ పీస్ అయినందుకు గర్వంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.కాగా థాయ్‌లాండ్ - కాంబోడియా సరిహద్దుల్లోని ఖ్మేర్-హిందూ ఆలయం విషయంలో తలెత్తిన వివాదం కారణంగా జులై 24న ప్రారంభం అయిన సైనిక దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ దాడుల్లో ఇరు దేశాలలో కనీసం 35 మంది (సైనికులు, సామాన్య పౌరులతో సహా) మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. 2,00,000 మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, %ూజూాచీ% అధ్యక్షుడిగా, సీజ్‌ఫైర్ చర్చలకు మధ్యవర్తిత్వం వహించాలని ప్రతిపాదించింది. దీంతో కాంబోడియా ప్రధాని హున్ మనెట్, థాయ్‌లాండ్ యాక్టింగ్ ప్రధాని ఫుమ్తామ్ వీచయాచై మలేసియాలోని పుత్రజయలో నేడు చర్చలు జరపడానికి అంగీకరించారు. ఈ చర్చలు సఫలం అయ్యి నిబంధనలు లేని తక్షణ సీజ్‌ఫైర్ అమలులోకి వచ్చినట్లు కాంబోడియా, థాయ్‌లాండ్, మలేసియా నాయకులు ఓ ప్రకటన జారీ చేసారు.

## గతంలో పెట్టుబడుల పేరుతో
## వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారు

ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనపై స్పందించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారని స్వామి విమర్శించారు. ఫారెన్ ట్రిప్పుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన చేసి, సింగపూర్ తో ఏపీకి ఉన్న సత్సంబంధాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇవాళ చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రానికి అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారు... జగన్ తన ఐదేళ్లలో కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా? అంటూ మంత్రి స్వామి దెప్పిపొడిచారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం... పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.

## ఆంక్షలతో జననేత జగన్‌ను అడ్డుకోలేరు

తిరుపతి: వైఎస్ జగన్ పర్యటనపై అడుగడుగునా ఆంక్షలు పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. యన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. “ఎల్లుండి వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనకు రానున్నారు. అక్రమంగా అరెస్టయిన కాకాణిని పరామర్శించనున్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో మా నేతలకు నోటీసులు ఇచ్చారు. జైలు దగ్గరకు ఎవరూ వెళ్లకూడదని నోటీసుల్లో పేర్కొన్నారు” అని భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు.“వైఎస్ జగన్‌ను చూసేందుకు జనం భారీగా వస్తారు. అభిమానంతో వచ్చే జనాన్ని ఎవరూ ఆపలేరు. జగన్ పర్యటనపై ఆంక్షలు విధించడం సరికాదు’ అని భూమన అన్నారు. పీ-4 పేరుతో చంద్రబాబు ఊదరగొట్టి ప్రచారం చేస్తున్నారని.. పేదలను ధనికులను చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు” అంటూ భూమన దుయ్యబట్టారు.నెల్లూరు జిల్లా: ఆంక్షలతో జననేత వైఎస్ జగన్‌ను అడ్డుకోలేరని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. “వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా పోలీసులు రెండు నోటీసులు ఇచ్చారు. ప్రజలు ఎవ్వరూ పర్యటనలో పాల్గొనకూడదు అంటున్నారు. 31న నెల్లూరు పర్యటన విజయవంతం చేసి తీరుతాం’ అని చంద్రశేఖర్‌రెడ్డి తేల్చి చెప్పారు. పోలీస్ ఆంక్షలు, అక్రమ కేసులకు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు భయపడరన్నారు.

## ఏ పార్టీ అయినా సంక్షేమ పథకాలను స్వాగతించాల్సిందే

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. పథకాల విషయంలో విమర్శలు చేసుకుంటూ పోతే అర్హులైన పేద, బడుగు వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను బడంగ్‌పేట్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదనడం అవాస్తవమని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే దాదాపు 90వేల కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇక ముందు సైతం రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అమలైన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ అలాగే కొనసాగించారని సబిత గుర్తు చేశారు.టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సదరు రెండు పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు.

## యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తుగూడెంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథుకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాట్లాడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటామని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని? చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## పార్టీ పెద్దలతో భేటీ తర్వాత క్లారిటీ ఇస్తా

గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు. తన బాధలు వారికి చెప్పిన తర్వాత తాను బీజేపీలో తిరిగి చేరే అంశంపై క్లారిటీ ఇస్తానని చెప్పారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ అభ్యర్థి వ్యక్తిగతంగా పిలిస్తే.. వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు.బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనను గుర్తించకపోయినా.. తనను గుర్తించే వాళ్లు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. వారంతా బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడుతున్నారన్నారు. తాను వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే అక్కడ బీజేపీ ఓటు బ్యాంక్ చాలా బాగా పెరిగిందని వివరించారు.

# విశాఖలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయండి

లోకేష్ చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు సఫలం కావడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంపెనీలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటు సిద్ధం అయింది. దీంతో ఇరు వర్గాల అధికారుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి నారా లోకేష్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ చేసుకున్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా షాంగ్రీలా హోటల్‌లో ఈ ఒప్పందం జరిగింది. ఒప్పందం అనంతరం ఎంఓయూపై టె: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.జారాక్ట్, .ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఏపీ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ సంతకాలు చేశారు.ఏపీలో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, ఖూ ×అఎ. ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా.. టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్‌లో సీఎం చంద్రబాబు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం చంద్రబాబుతో మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, టీజీ భరత్ కూడా సింగపూర్ వెళ్లారు.ఈ తరుణంలో ఇప్పటికే పలు కంపెనీలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మూడో రోజు పర్యటన సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఎస్ టి టెలి మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్(ఇండియా) హెడ్ రీతూ మెహ్లావత్‌తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. భారత్ లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్ టి టెలి మీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయండని కోరారు. ఉత్తర ప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.ఈ విషయం పై రీతూ మెహ్లావత్ స్పందిస్తూ.. భారత్ లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగా వాట్ల క్రిటికల్ ఐటీ లోడ్ తో 30 డేటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్ లో తమ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగా వాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నత స్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లావత్ తెలిపారు.కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే.. పిటిషనర్ తరఫు న్యాయవాది రితేష్ పాటిల్ క్షమాపణ కోరుతూ.. కేసు విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ తరుణంలో కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలంటూ నోటీసులు సీజేఐ గవాయ్ నోటీసులు జారీ చేశారు. ఈ అంశంపై తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.గోపన్‌పల్లి గ్రామం సర్వే నంబర్ 127లోని సొసైటీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో పాటు నిర్మాణాలను జేసీబీతో కూల్చేశారంటూ గచ్చిబౌలి పీఎస్‌లో 2016లో కేసు నమోదైంది. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు.. ఈ కేసులో ఏ-1గా కొండల్ రెడ్డి(రేవంత్ సోదరుడు), ఏ-2గా ఈ.లక్ష్మయ్య, ఏ-3గా రేవంత్ రెడ్డిని చేర్చారు. ఎల్బీ నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. వాదనలు విన్న జస్టిస్ మౌషమీ భట్టాచార్య ధర్మాసనం.. రేవంత్ రెడ్డి ఘటనా స్థలంలో లేరనే విషయాన్ని ఫిర్యాదుదారు సైతం అంగీకరించారని పేర్కొంది.

# బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల దీక్ష చేస్తా

ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేయనున్నట్టు ఆమె తెలిపారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నాను కేవలం బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న డ్రామాగా ఆమె పేర్కొన్నారు. అటు, బీజేపీ నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకుని తిరుగుతున్నారని కవిత దుయ్యబట్టారు. బీసీ బిల్లు ఎంత అవసరమో దేశానికి చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత అన్నారు.హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దిల్లీలో తలపెట్టిన ధర్నా కేవలం బిహార్ ఎన్నికలను దృష్టి పెట్టుకుని చేస్తున్న డ్రామా అని విమర్శించారు. బీసీ బిల్లు విషయంలో చేయాల్సిన పని చేయకుండా కాంగ్రెస్ పార్టీ సాగదీత ధోరణి అవలంభిస్తోందని మండిపడ్డారు. భాజపా నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు.ఆర్టీసీని తమ మాతృ సంస్థగా భావించి దశాబ్దాల పాటు ఆ సంస్థకు సేవలందించిన కార్మికులు పదవీ విరమణ తర్వాత అష్టకష్టాలు పడుతున్నారు.డ్యూటీ దిగిపోయి ఏండ్లు గడుస్తున్నా.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడంతో గౌరవప్రదమైన జీవితం గడపలేకపోతున్నారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ అమౌంట్‌తో పాటు, సీసీఎస్ చెల్లింపులు ఏడాదిగా పూర్తిగా నిలిచిపోయాయి. 2017 వేతన సవరణకు సంబంధించిన ఏరియర్స్ పెండింగ్‌లో ఉండటం వల్ల దుర్భర జీవితం గడుపుతున్నారు. ఈ క్రమంలోనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఇటీవల రాష్ట్రంలోని పలు డిపోల ఎదుట ఆందోళన బాట పట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.అయితే, తాజాగా ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల కష్టాలపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల ఆకలి కేకలు పెడుతున్నారని మండిపడ్డారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక, పింఛన్ అందక పూట గడవడానికి 15 వేల మంది కార్మికులు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. సంస్థ లాభాల్లో ఉందని చెబుతూ.. ఇన్నాళ్లు సంస్థ కోసం శ్రమించిన కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పెండింగ్ బకాయిలు, పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరిగి కార్మికులు విసిగిపోయారని అన్నారు. పెండింగ్ ప్రయోజనాలను ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పని ప్రభుత్వ పెద్దల తీరు చూసి.. ఇక నుంచి ప్రతి సోమవారం ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు నిరసన తెలపాలని నిర్ణయం తీసుకోవడం సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతోందని అన్నారు. పెన్షన్ సదుపాయమే లేకుండా ఉద్యోగంలో చేరి తక్కువ వేతనాలతో పనిచేసిన శ్రామిక్, డ్రైవర్, కండక్టర్ క్యాడర్ కార్మికుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందన్నారు. 16 వేల మంది కార్మిక కుటుంబాలకు ఇకనైనా రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని, వారి పింఛన్లు క్రమం తప్పకుండా మంజూరు చేయాలి కవిత డిమాండ్ చేశారు.

# ఏనుగుల సంచారంపై వాట్సప్ గ్రూపుల ద్వారా అప్రమత్తం చేయాలి

ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఏనుగులు సంచరిస్తున్న ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హెూంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు ‘ఆపరేషన్ మహదేవ్’ చేపట్టినట్లు వివరించారు.ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. ‘ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు’ అంటూ కౌంటర్ ఇచ్చారు.పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హెూంమంత్రి నిలదీశారు.పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.పహల్గామ్ లో చోటు చేసుకున్న ఘటనలపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా.. లోక్ సభలో ప్రకటన చేశారు. నిండు సభలో దీనిపై ఆయన మాట్లాడారు. పహల్గామ్ నరమేధం అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటినీ ఒక్కటొక్కటిగా ప్రస్తావించారు.ఈ క్రమంలో ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలనూ సంధించారు.ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంపైనున్న ఉగ్రవాద శిబిరాలను భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తాజాగా నిర్వహించిన ఆపరేషన్ మహదేవ్ కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు అమిత్ షా. రెండు రోజుల్లోనే ఆపరేషన్ సింధూర్ నిలిపివేయడానికి గల కారణాలను కూడా ఆపరేషన్స్ స్థాయిలో జరిగిన సంప్రదింపుల తరువాతే ఆపరేషన్ సింధూర్ ను నిలిపివేశామని అమిత్ షా తెలిపారు.

# ఏం జరిగినా యాప్‌లో అప్‌లోడ్ చేయండి

ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..ఏ కేసులు పెట్టినా.. అది రెడ్‌బుక్ ప్రకారమే జరిగుతోందని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు వైసీపీ నేతలు. అయితే, ఇప్పుడు వైఎస్ జగన్ డిజిటల్ ఉద్యమానికి తెరలేపేందుకు రెడీ అవుతున్నారు.. త్వరలోనే ఓ యాప్ తీసుకు వస్తున్నాం.. అన్యాయం జరిగినా.. తప్పు జరిగినా.. ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయండి.. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని ప్రకటించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్..తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ పీఏసీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు జగన్.. త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం.. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే ఆ యాప్‌లో నమోదు చేయవచ్చు అన్నారు.. పలానా వ్యక్తి, పలానా అధికారి.. వారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలు కూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీ కూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆ కంప్లైంట్ ఆటోమేటిగ్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోందన్నారు.. అయితే, ఆ ఫిర్యాదులపై మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా పరిశీలన చేస్తాం అని వెల్లడించారు.. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు.. ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయొచ్చు.. ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని మరోసారి వైఎస్ జగన్ హెచ్చరించారు.దోచుకుంది దాచుకోవడానికే..!ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనపై హాట్ కామెంట్లు చేశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ పీఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేవలం దోచుకున్న డబ్బులు దాచుకోవడానికి మాత్రమే సింగపూర్ పర్యటన అని ఆరోపించారు.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు.. అంతా దోచుకుంటున్నారని మండిపడ్డారు.. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని, ఇప్పుడు రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు.. ఇంత కన్నా పచ్చిమోసం ఉంటుందా? అని నిలదీశారు.. ఫీజురియింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మానేస్తున్న పరిస్థితులు వచ్చాయి. రైతులను పరామర్శించడానికి వెళ్తే కేసులు పెడుతున్నారు. ఐదేళ్లలో అన్నిరకాల అప్పులు రూ.3.32 లక్షల కోట్లు చేశాం.. ఈ 14 నెలల్లో చంద్రబాబు అందులో 52శాతం చేశాడు.. ఏ పథకం లేదు, ఏ స్కీమూ లేదు.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు.. అంతా దోచుకుంటున్నారు.. కేవలం దోచుకున్న డబ్బులు దాచుకోవడానికి మాత్రమే సింగపూర్ పర్యటన అని దుయ్యబట్టారు.ఇక, పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదలచేస్తాం.. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చు అన్నారు వైఎస్ జగన్.. పలానా వ్యక్తి, పలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలుకూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీకూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆ కంప్లైంట్ ఆటోమేటిగ్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోంది.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తాం.. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు.. ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయొచ్చు.. ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని హెచ్చరించారు జగన్..ఇప్పుడు చంద్రబాబు ఏదైతో విత్తారో అదే చెట్టవుతోంది. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో.. కార్యక్రమం కింద బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ.. కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. మండలాల్లో కూడా దాదాపుగా పూర్తికావొచ్చిందన్నారు జగన్.. 90 నియోజకవర్గాల్లో గ్రామస్థాయిలోకూడా ప్రారంభమై ముమ్మరంగా సాగుతోంది.. వచ్చే నెలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం ఉధృతంగా చేయాలి.. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు, ప్రతి కుటుంబానికీ ఎంత బాకీ పడ్డాడో చెప్పాలి..

## పహల్గామ్ ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ఎవరైనా రాజీనామా చేశారా?

చర్చ వాడివేడిగా జరుగుతోంది.జమ్మూకశ్మీర్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెప్తుండటాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అక్కడ పరిస్థితులు అంతా నార్మల్గా ఉంటే ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. పహల్గాంలో పర్యాటకుల వద్ద భద్రతా సిబ్బంది ఎందుకు లేరని అధికార పక్షాన్ని ఆమె నిలదీశారు. ఇది పూర్తిగా నిఘా సంస్థలు, కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కాదా ? అని సూటి ప్రశ్నలు సంధించారు.ఏప్రిల్ 22న పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి బాధ్యత ఎవరు వహిస్తారు? హెూంమంత్రిదా? ప్రధానమంత్రిదా? అని ప్రియాంక వరుస ప్రశ్నలు సంధించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చెప్తున్నా.. టీఎఆర్ఎఫ్ వరుస దాడులు చేస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్.. పహల్గామ్ ఘటనపై గంటన్నరసేపు అనేక విషయాలు ప్రస్తావించారని, ఒక పాయింట్ పై మాత్రం స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టపగలే ఉగ్రదాడి ఎందుకు, ఎలా జరిగిందన్న విషయంపై ఆయన వివరణ ఇవ్వలేదని ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు.నిధులు, నియామకాలు కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు నారా చంద్రబాబునాయుడికి, నిధులు రాహుల్‌గాంధీకి, నియామకాలు చంద్రబాబు తొత్తులకు ఇస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి ప్రజాధనం లూటీ అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఆదివారం హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద పరకాలలో ‘పోచంపల్లి ఫౌండేషన్’ఆధ్వర్యంలో మహిళలకు కేసీఆర్ కిట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సదస్సులో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో 111 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయినట్టు తెలిసిందని ఆందోళన వ్యక్తంచేశారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. మీ పిల్లలకు ఇలాంటి విషాహారమే పెడతారా? అని ప్రశ్నించారు. అందాల పోటీలకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు, వారిని చూసి సొంగకార్చే వారి కోసం ఒక్కో భోజనానికి రూ.లక్ష చెల్లించిన ఈ ప్రభుత్వం.. విద్యార్థులకు రూ.150 వెచ్చించలేదా? అని ప్రశ్నించారు.

## కర్కనాగరాజును అభినందించిన తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జులై 30 : ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్కనాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా వారు ఈ రోజు తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గారిని మర్యాద పూర్వకంగా వారి ఆఫీస్ లో కలిసారు. అనంతరం డాక్టర్ గుమ్మడి వెన్నెల గారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవాలందించిన పలువురు ప్రముఖులకు అవార్డు అందజేయగా కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజుకు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించ

## ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ : కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట జూలై 30 శుభోదయం న్యూస్ (మల్లొడ్డి కృష్ణ): నూతన రేషన్ కార్డులు తీసుకోవడంప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ కలెక్టర్ జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు జారీ 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 44,694 మందికి నూతన రేషన్ కార్డు ద్వారా లబ్ధి చేకూరింది పాపన్నపేట మండలంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా గతంలో రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకోవడం జరిగింది కలెక్టర్ పాపన్నపేట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రేషన్ కార్డుల తీసుకోవడం ప్రజల చిరకాల



కోరిక నెరవేరిన వేళ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు పాపన్నపేట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ సతీష్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నపేట మండలంలో స్థానిక శాసనసభ్యులు వారిచే రేషన్ కార్డుల పంపిణీ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గ్రామాల వారీగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 రోజున ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు లేవని దరఖాస్తు చేసుకుంటామని తెలపగా ఒక ఫార్మాట్ వారికి అందించి వారు ఇచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఆధారంగా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా కుటుంబ సభ్యుల పేర్ల నమోదు 2342 చేసుకున్నారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని. జిల్లావ్యాప్తంగా 44694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సహకరించాలి కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జూలై 30 శుభోదయం న్యూస్ (మల్లొడ్డి కృష్ణ) : మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనీ చెప్పారు.జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు.. మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు , యువత కంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణాను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు.ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యంలేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిగా పెంచాలన్నారు సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు జిల్లాలో అన్ని మద్యం షాపులలో 18 సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మ రాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు గ్రామస్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు డ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి పర్యటనకు అవకాశం



శుభోదయం న్యూస్ /పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి, జూలై-30: బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామ క్రీడా ప్రాంగణం, అంబేడ్కర్ చౌరస్తా మైదానంలో ముర్మురు ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారె-స్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈ ఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి - మహంకాళి జూలై-30: బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ లోని డార్మెంటరీ, బాలికల టాయిలెట్స్, కిచెన్ రూమ్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో డ్రైనేజీ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ కు రెండు వైపులా హై మాస్ లైట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పి.ఆర్. డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, కేజీబీవీ ఎస్. ఓ. కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కే.సి పుల్లయ్య విద్యాలయ పాఠశాల ఘనంగా ప్రారంభోత్సవం

### చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- (శుభోదయం న్యూస్): గౌతమి నగర్‌లోని కే.సి. పుల్లయ్య విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఈ తరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని"ఆకాంక్షించారుక్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు. పాఠశాల



నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గందరగోళంలో అంగన్‌వాడీ సెంటర్లు టీచర్లు, ఆయాలు

### అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ఉన్న దాదాపు 65,000 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లను,ఆయాలను 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రిటైర్‌మెంట్ చేసిన తరువాత వారికి టీచర్‌కు రూ. 2,00,000, ఆయాలకు రూ. 1,00,000లు వారికి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లకు సర్వీసును బట్టి సూపర్‌వైజర్ పోస్టులలో నియమించాలని, కనీస పెన్షన్ రూ. 5,000లు చెల్లించకుండా గత 50 సంవత్సరాలుగా గౌరవ వేతనం పొందుతుండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 18,000లు వేతనం చెల్లించాలని, సెంటర్ అద్దెలు, గ్యాస్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు ప్రతినెలా చెల్లించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 1000 పాఠశాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ నిర్వహించాలని రూ. 33కోట్లు కేటాయించడం అదే విధంగా నాలుగేళ్ళు నిండిన చిన్నారులను మాత్రమే ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్చుకోవాలి అనే నిబంధనలు అంగన్‌వాడీ కేంద్రాలకు మరియు నూతన విద్యా విధానం మధ్య తేడాలు స్పష్టమైన సమాచారం లేక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళన చెందుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా మారుస్తే టీచర్లను, ఆయాలను మొదటి ప్రాముఖ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిడిఎస్‌లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 50 సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వీరికి పోటీగా తాత్కాలిక పద్ధతిలో ఒక టీచర్, ఒక ఆయాను నియమించడానికి బదులుగా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు పెంచి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని లేని యెడల రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సాయిశ్వరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఏ జే ఆర్ ఫౌండేషన్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల శివాజీ ఒక చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు ప్రమాదవశాత్తు కంపెనీలలో గ్యాస్ లీకేజ్ ఐ పేలడం వలన తన శరీరంకాలి గాయాలవ్వడం వలన చికిత్సపొందుతున్నారు.రామంతపూర్ లోనీ మ్యాట్రిక్స్ హాస్పిటల్ లో ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని డాక్టర్లతో మాట్లాడి సహాయంగా ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్నకి సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ టీం సభ్యులని హాస్పిటల్ కి పంపించి వారి కుటుంబానికి 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐటి ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ సందర్శన సందర్శించిన గండిపేట పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లోని ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ ను పల్లవి మోడల్ స్కూల్ నుంచి 75 మంది ఉత్సాహభరిత విద్యార్థులు మరియు 7 మంది ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు ప్రేరణనివ్వడం, వినూత్నత పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా, నూతన సాంకేతిక పరిజ్ఞానాలకు ప్రాథమిక అవగాహన కల్పించడమేని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమం డా. యు.కే. చౌదరి, అడ్వైజర్ ఇన్నొవేషన్ ఇంక్యూబేషన్, నిర్వహించిన "ఇన్నొవేషన్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ మరియు విద్యార్థుల కోసం అవకాశాలు" అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన సెషన్‌తో ప్రారంభమైంది. ఆయన కొత్త ఆలోచన ఎలా ఆవిష్కృతమై, ఆచరణకు వస్తుందనే దానిపై లోతైన అవగాహననిచ్చారు. చౌదరిగారు నేషనల్ ఇన్నొవేషన్ ఛాలెంజెస్, హ్యాకథాన్లు, స్టార్టప్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనే అవకాశాలను వివరించారు. అనంతరం డా. బి.వి.ఎస్. రావు, కోఆర్డినేటర్ ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్, "డిజైన్ థింకింగ్ మరియు సిబిఐటిలో ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ ప్రాముఖ్యత" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. వినూత్న ఆలోచనల్లో డిజైన్ థింకింగ్ యొక్క పాత్రను, యూజర్-సెంట్రిక్ డిజైన్ యొక్క అవసరాన్ని వివరించారు. విద్యార్థులను ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ లోని వివిధ సాంకేతిక విభాగాల పర్యటనకు తీసుకెళ్లారు. వారు సందర్శించిన భాగాలు: 3డి ప్రింటింగ్ ల్యాబ్ 3డి ప్రింటర్లు, స్కానర్లు లాంటి పరికరాల డెమోలను వీక్షించారు. రోబోటిక్స్ మరియు డ్రోన్ ల్యాబ్ పరిశ్రమల్లో వినియోగించే డ్రోన్లు మరియు హ్యూమనాయిడ్ రోబోట్ల ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. పి సి బి తయారీ విభాగం సర్క్యూట్ బోర్డుల డిజైన్ మరియు తయారీ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్శనలో డా. బి.వి.ఎస్. రావు, డా. వనిత, మిసెస్ సుజాత గుప్తా, డా. ధర్మలింగం, మరియు డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్ లాంటి సి బి ఐ టి ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై, టెక్నాలజీలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. సందర్శనలో విశేష ఆకర్షణగా నిలిచింది నయన సాథి వంటి నాలుగు వినూత్న స్టార్టప్ ఆలోచనల ప్రదర్శన. ఈ ప్రాజెక్టులు వివిధ నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు రూపొందించగా, ప్రస్తుతం ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ మద్దతుతో ఇంక్యూబేషన్ దశలో ఉన్నాయి.

అదనంగా, సిబిఐటికు చెందిన విద్యార్థి ఆవిష్కర్త టి. శరత్ తన "క్విక్‌ప్రింట్" అనే స్టార్టప్ ఐడియాను ప్రదర్శించాడు, ఇది విద్యార్థుల కోసం రూపొందించిన స్మార్ట్ ప్రింటింగ్ సొల్యూషన్. ఈ సందర్శన విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా, అవగాహన పెంచేలా సాగింది. వినూత్న ఆలోచనలు, డిజైన్ థింకింగ్, సాంకేతిక పరిజ్ఞానం వాస్తవ జీవిత సమస్యలకు ఎలా పరిష్కారాలు అందించగలవో వారికి అర్థమయ్యేలా మారింది. సిబిఐటి ప్రిన్సిపల్ డా. సి.వి. నరసింహులు ఈ కార్యాచరణను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు యువతలో సృజనాత్మకత మరియు ఆంతప్రేరణను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు.

## లంచం తీసుకుంటూఢ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏఈఈ అనిల్ కుమార్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై-30: జగిత్యాల జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ విభాగంలో పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏ ఈ ఈ ) అనిల్ కుమార్ లంచం తీసుకుంటూ రేడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల ప్రకారం, కోరుట్లకు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశ్ దగ్గర నుంచి రూ. 23 లక్షల బిల్లును క్లియర్ చేయడానికిగాను రూ. 18,000 లంచం డిమాండ్ చేశాడు. చివరికి ఇద్దరి మధ్య రూ. 10,000కి ఒప్పందం కుదిరింది. ఈ వ్యవహారంలో మొదటగా రూ. 3,000 తీసుకున్న అనిల్ కుమార్, మిగిలిన రూ. 7,000 తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఉందా లేదా అంటున్న ప్రజలు

### జిల్లాస్థాయిలో బిజెపి పట్టింపులేని బెల్లంపల్లి నియోజకవర్గం



మంచిర్యాల జిల్లా ( శుభోదయం న్యూస్) : బెల్లంపల్లి నియోజకవర్గంలో చాలా ప్రాధాన్యత ఉన్న బిజెపి పార్టీ స్థానిక వ్యక్తులు భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా పార్టీకి పనిచేస్తూ సమస్యల తో సతమతమవుతున్నటువంటి పరిస్థితులలో ఉన్నటువంటి పరిస్థితులు రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపిని బలోపేతం చేయడానికి బూత్ స్థాయి కార్యకర్తలకు అండదండలుగా ఉంటారా (కాంగ్రెస్ పార్టీ నీ తట్టుకోవడం కుదురుతుందా, టిఆర్ఎస్ పార్టీలు చేరుతారా) ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కలిససే బిజెపి వ్యక్తి మాకు కావాలి అంటున్నటువంటి బిజెపి బూత్ స్థాయి నాయకులు. ఎన్ని సంవత్సరాలుగా మేము ఉన్నాము అంటూ గుర్తింపు లేని వ్యక్తులు వచ్చి నాయకులుగా చలామణి అవుతున్నారు స్థానికంగా ఉండని వారు వారి స్వలాభం కోసం వచ్చి అనంతరం వారు ఆశించిన ప్రయోజనాలు లేనియెడల పక్క నియోజకవర్గాలలో పని చేస్తున్నారు.మాకు కావాలి హిందూ సమాజం మాకు కావాలి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం బెల్లంపల్లి నియోజకవర్గం లో రావాలి అలా రావాలి అంటే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందుబాటులో ఉండే వారే కావాలి,మాకు మంచి నాయకుడు కావాలి,పాత నీరు వద్దు కొత్తనీరు కావాలి. అంటున్నటు వంటి యువత బిజెపి ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నటువంటి ప్రజల కోరికను జిల్లా గమనించాల్సిన అవసరం ఉంది జిల్లా బాధ్యతలలో ఉన్నటువంటి నాయకులు బెల్లంపల్లి నియోజకవర్గంపై కాస్త ఫోకస్ పెట్టాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉంది అలాంటి పరిస్థితులలో జిల్లా నాయకులు పట్టించుకోకపోవడం వల్ల నియోజకవర్గంలో పని చేస్తున్నటువంటి మండల అధ్యక్షులు అందరికీ ఇబ్బందికరంగా ఉందని వారు బయటికి చెప్పలేని విధమైనటువంటి పరిస్థితుల్లో నెలకొన్నాయి కొత్తవారికి అవకాశం ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అని చెప్పుకోవడానికి భయపడుతున్నటువంటి యువత బెల్లంపల్లి నియోజకవర్గం లో కార్యకర్తలకు రాత్రింబగళ్లు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే ధైర్యం ఇచ్చే నాయకులకే జిల్లా పార్టీ జిల్లా పదవులు కట్టబెట్టి పార్టీ బలోపేతం అయ్యేవిధంగా చూడాలని బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తలు ప్రజలు కోరుకుంటున్నారు.

## కల్యాణమస్తు షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 30: పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ. కల్యాణమస్తూ షాపింగ్ మాల్ ను సినిమా నటి అనన్య తో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం షాపింగ్ మాల్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు షాపింగ్ మాల్ యాజమాన్యం పట్టణ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## .పెద్దపల్లి మండలంలోని సబ్బితం జలపాతం అభివృద్ధి కి (6) ఆరు కోట్లు నిధులు మంజూరు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 30: ఈ సందర్భంగా బుధవారం రోజు సబ్బితం గ్రామ శాఖ ఆధ్వర్యం లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమాణారావుని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి కృత్ఞతలు తెలియచేసినారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పుడు కేటాయించిన ఆరుకోట్ల నిధులు జలపాతం అభివృద్ధికి పూర్తి స్థాయిలో సరిపోని యెడల మరిన్ని నిధులు మంజూరు ఇప్పిస్తానని,అదేవిధంగా ఈ నిధులు జలపాతం వద్ద మాత్రమే పనులు జరుగుతాయని, సబ్బితం ప్రధాన రహదారి నుండి గట్టుసింగారం జలపాతం వరకు వున్న మట్టి రోడ్డు పూర్తిగా బి టీ రోడ్డు,సీసీ రోడ్డు గా చేయుటకు మరో 2.5 ( రెండు కోట్ల యాభై లక్షలు) త్వరలో మంజూరు ఇప్పించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సబ్బితం కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చంద శంకర్, కందుల అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, కల్లేపల్లి కిష్టయ్య, మాదాసి రాజయ్య పాల్గొన్నారు.

## రోడ్లపై ఉన్న ఆవుల పట్ల యజమానులు బాధ్యత వహించాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -30: జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ. పెద్దపల్లి పట్టణంలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఆవులు రోడ్లపై సంచరిస్తూ వాహనల రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తు వాహనదారులు ప్రమాదలకు గురువుతున్నారని. అలాగే ఆవులు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరుగుతుందని.ఆవుల యజమానులు వాటిని ఇండ్లలోకి తీసుకవేళ్ళాలని లేని యెడల రెండు రోజుల్లో పశు వైద్య అధికారులు మరియు పోలీస్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ సిబ్బంది చేత గోశాలలకు తరలించడం జరుగుతుందని. అలాగే గోవుల కోసం వచ్చిన వారికి భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు.

## మంచిర్యాల లో వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగాలి

### సింగరేణి ప్రజల హక్కుల కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): మంచిర్యాల సింగరేణి ప్రాంతం నుంచే రైల్వే శాఖకి ఏటా దాదాపు 10 వేల కోట్లు నుంచి 15 వేల కోట్లు వరకు రెవెన్యూ వస్తోంది. అలాంటి పెద్ద ఆదాయం ఇచ్చే ఈ ప్రాంత ప్రజలు రైళ్లు ఆపాలని కోరితే దాన్ని పట్టించుకోకపోవడం ఎంత నిర్లక్ష్యం? అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర రైల్వే శాఖను ప్రశ్నించారు. ఇన్నాళ్లు గా వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లు మంచిర్యాల లో ఆపాలని కోరుతున్నాం సింగరేణి కార్మికులు, ప్రజలు, విద్యార్థులు ఎవరి ప్రయాణానికైనా ఇవి బాగా అవసరం. కానీ ఇప్పటివరకూ ఎటూ నిర్ణయం లేకపోవడం బాధాకరం. మన బొగ్గు తీసుకెళ్లి ఆదాయం చేసుకుంటున్నారు. కానీ మంచిర్యాల లో రైళ్లు ఆపడం లేదు , ఇది తక్షణమే ఆపాలి అని ఎంపీ వంశీకృష్ణ గట్టిగా చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల తరఫున మంచిర్యాల ప్రజల కోసం, వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లను మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఆపాలని మరోసారి గట్టిగా డిమాండ్ చేశారు .

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి



బద్వేల నియోజకవర్గ రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు జులై 31తేదీ బద్వేల్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుంది. ప్లీనరీ సమావేశాల కరపత్రాలను బ్రహ్మంగారి మఠం నందు వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలోని విద్యార్థిని విద్యార్థులు జిల్లా అధ్యక్షుడు రాహుల్ చేతులు మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాహుల్ జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం నిర్వహించాలని ఈ జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా విద్యను కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రయత్నం లో భాగంగా విద్య హక్కులను కేంద్రంలో బిజెపి కలరాస్తుంది .అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సంవత్సరం అయినప్పటికీ ఉన్న విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు పెండింగ్ ఉన్నాయి .దాని ద్వారా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు, అదేవిధంగా తల్లికివందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేసే విధంగా చూడాలి,సంక్షేమ హాస్టల్లో దాదాపు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు .ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు నెలకు 3000 రూపాయలు పెంచాలి. అదేవిధంగా ఇప్పటి యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న వంటి గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ఈ ప్లీనరీ సమావేశాలు లో విద్యార్థులు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు అరవింద్ ,రాజశేఖర్ మండల సహాయ కార్యదర్శి దేవా కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ చౌక్ హెూల్ సెల్ కూరగాయల మార్కెట్ నూతన కమిటీ ఎన్నిక.





నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా పరిధిలోని గాంధీ చౌక్ హెూల్ సెల్ కూరగాయల మార్కెట్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ నూతన ప్రెసిడెంట్ గా మొహమ్మద్ హర్షద్, వైస్ ప్రెసిడెంట్ గా షేక్ జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీగా షేక్ కరీముల్లా, జాయింట్ సెక్రెటరీగా ఎస్ఎండి బిలాల్, ట్రెజరీగా ఎస్ఎండిఐ అయూబ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎస్ రాహిల్,ఎస్ మదర్ వలి, ఎస్ షేక్ షావాలి, ఎస్ వాసిమ్ ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే కమిటీ మెంబర్స్ గా 62 మందిని ఎన్నుకున్నారు.

## తిమ్మాపురం జమ్మి దోర్నాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :30.07.2025 న దోర్నాల మండలం లోని తిమ్మాపురం మరియు జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని ముందుగా గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంట ను సందర్శించి పత్తి లో ఏండు తెగులును గమనించడం జరిగింది. దీని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ, అలాగే మెగ్నీసిమ్ లోప నివారణకు పంట పై 30,రోజులకు, 60 రోజులకు, 90 రోజులకు 3 సార్లు పంట పై మెగ్నీసిమ్ సల్ఫేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. అలాగే పత్తి, కంది సాగు చేసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఆన్లైన్ లో పంట సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని కేంద్రం నందు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద నమోదు చేసుకోవాలని, అలాగే కౌలు రైతులు తప్పనిసరిగా కార్డు లు గ్రామ రెవిన్యూ అధికారి వద్ద తీసుకొని ఈ పంట నమోదు చేపించికోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చైతన్య, రవి కుమార్, సిబ్బంది రాములమ్మ, భాస్కర్ రెడ్డి, రామయ్య, రైతులు పాల్గొన్నారు.




## జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొట్లా రామారావు



తాడేపల్లి, (శుభోదయం న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు బొట్లా రామారావు ను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం తాడేపల్లి లోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయం లో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని బొట్లా రామారావు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఆయన తో బొట్లా రామారావు మాట్లాడుచూ నా పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేసి నన్ను తమరు గౌరవించారని, నేను శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కి అహర్నిశలు శ్రమిస్తానని, మరలా మిమ్ములను ముఖ్యమంత్రి ని చేసుకునేటందుకు పార్టీ కార్యకర్తలు, ప్రజలతో మమేకమై మన పార్టీ ని బలోపేతం చేసి మంచి ఫలితాలు సాధించే విధంగా పార్టీ ఆదేశాలు, పెద్దల సూచనల మేరకు ప్రణాళికా బద్ధంగా పనిచేస్తానని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి మనస్ఫూర్తిగా తన ఆశీస్సులు ఉంటాయని శుభాకాంక్షలు చెప్పారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025




ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించిన క్రీడలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి. సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలోఆల్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఒంగోలు నగరం నందు ఆగస్టు 17న జరుగుతున్నాయి ఈ కరాటే పోటీల బ్రోచర్ క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి బోరెడ్డి పల్లెలోని వారి స్వగృహం నందు ఆవిష్కరించారు మంత్రిగారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఆత్మ రక్షణ కొరకు కరాటే అవసరమని తమ ప్రభుత్వం గుర్తించి బాలికలకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు ఈ పోటీలకు మా వంతు సహకారాలు అందిస్తామని ఈ కరాటే పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్టేట్ కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్లూరి మోహన్ రావు మాట్లాడుతూ 14 రాష్ట్రాల నుంచి దాదాపు 700 మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ఒంగోలులో మొట్టమొదటిసారిగా ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు. ఎమ్మెస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 31 (శుభోదయం న్యూస్) : ఈవో మఠం మల్లికార్జున కుమారుడి పెళ్లి స్థానిక మహేంద్ర కళ్యాణమండపంలో బుధవారం జరిగింది మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు కందుకూరు రానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్ ): అనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన ఎమ్మార్పీఎస్ నాయకుడు సూరి పోగు శ్యామ్ మాదిగ కుటుంబాన్ని పరామర్శించడానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు ఉదయం 11 గంటలకు కందుకూరు రానున్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెస్ ఎఫ్ నాయకులు మరియు ఎం ఈ ఎఫ్ నాయకులు తరలిరావాలని జిల్లా ఎంఈఎఫ్ నాయుడు కత్తి ఐజాక్ లింగసముద్రం ఎం ఇ ఎఫ్ మరియు ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రకటనలో తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల ఏడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 31 (శుభోదయం న్యూస్) : భవన నిర్మాణ కార్మికుల ఏడవ మహాసభలను ఆగస్టు మూడో తేదీన నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు పిలుపునిచ్చారు ఈ మాసవుల్లో భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు స్కాలర్షిప్లు మంజూరు చేయాలన్నారు స్టీల్ సిమెంట్ ధరలను తగ్గించాలని తగ్గించాలని ఉచితంగా ఇసుకను పంపిణీ చేయాలన్నారు, 2019 నుండి ప్రమాదాల్లో అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలు ఆదుకోవాలని అన్నారు.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW. SUBHODAYAMDAILY.COM
గురువారం - 31 - జూలై - 2025

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి సిపిఎం డిమాండ్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 31 (శుభోదయం న్యూస్) : స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు బుధవారం స్థానిక ఏ డి ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూవిద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ఆపాలి, ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ఇండ్లకు స్మార్ట్ మీటర్ బిగించరాదని.. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ గారు గుంతకల్ తిలక్ నగర్ ప్రాంతాల ప్రజలతో కలిసి వారి విద్యుత్ బిల్లుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు విద్యుత్ బిల్లుల భారాలను తగ్గించాలని ఆగస్టు 5వ తేదీన గుంతకల్లు ఆలూరు రోడ్డు ఏ.డి.ఇ కరెంట్ ఆఫీస్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

### శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో

## షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లి రామాంజనేయులు జూలై 31 (శుభోదయం న్యూస్): బుధవారం షష్టి సందర్భంగా కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత కొలిచిన వారికి కొంగుబంగారం సంతాన ప్రాప్తి అయిన మద్దికేర గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో షష్టి సందర్భంగా



స్వామివారికి సామూహిక పంచామృత అభిషేకాలు ఆశ్లేష నక్షత్ర దోషం కుజ గ్రహ కాల సర్పదోష రాహు కేతు నివారణ ఆరోగ్య సంతాన సౌభాగ్యం కొరకు ఉద్యోగ విద్యా వ్యాపార అభివృద్ధి కొరకు సామూహిక హోమాలు అభిషేకాలు విశేష పూజలు జరుపబడినది అలాగే భక్తులకు కసాపురం గ్రామానికి చెందిన ఓబులేష్ లక్ష్మీదేవి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం మద్దికేర ఆలయ నిర్వహకుల శ్రీ విజయ ప్రసాద్ యాదవ్ సెల్ నెంబర్ 8121141513,,9346804233,,

## డి.వడ్డిపల్లి సర్పంచ్ స్వచ్ఛ ఆంధ్ర పుష్కరాలు అవార్డు గ్రహీత వేపమాను చెంచమ్మ ఇంక లేరు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా దక్కిలి మండలం జులై 30: డి.వడ్డీపల్లి



పంచాయితీ గ్రామ సర్పంచ్ వేపమాన చెంచమ్మ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు ఆమె మృతి పట్ల గ్రామ మండలంలోని ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు పది సంవత్సరాలుగా డి.వడ్డీపల్లి గ్రామానికి ఎన్నో సేవలు అందించిన వేపమాన చెంచమ్మ అకాల మరణం జీర్ణించుకోలేకపోతున్నామని ఆమె అందించిన సేవలు చిరస్మనీయంగా చరిత్రలో నిలిచిపోతాయని గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఘనత ఆమెకే దక్కుతుందని అలాంటి మంచి మనసున్న మనిషిని మళ్లీ చూడబోమని గ్రామ ప్రజలు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు 2017 సంవత్సరంలో జిల్లాలోని రెండు స్వచ్ఛ ఆంధ్ర పుష్కరాలు అవార్డులకు గాను మొదటి అవార్డు ప్రధానమంత్రి చేతుల మీదగా అందుకున్న సర్పంచ్ గా ఆమె నిలిచారు.

## ప్లాస్టిక్ పై యుద్ధం మునిసిపల్ కమిషనర్



(శుభోదయం న్యూస్) బాపట్ల: జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలో ఈరోజు ఉదయం నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను పారిశుద్ధ్య విభాగ అధికారులు కొనసాగించారు. కమిషనర్ స్వయంగా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ,ఫాన్సీ దుకాణాలు మరియు ఇతర వ్యాపార సముదాయాలపై దాడులను ముమ్మరం చేశారు. సుమారు 70 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 7వేల రూపాయల అపరాధ రుసుమును వసూలు చేశారు. ప్రతిరోజు దాడులు చేస్తున్నప్పటికీ ప్రసార సాధనాల ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇకపై అమ్మకాలు చేస్తున్న దుకాణాలను గుర్తించి సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ గారు, సి.హెచ్ కరుణా పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలపై అవగాహన సదస్సు




జంగారెడ్డిగూడెం డివిజన్ ఇంచార్జ్ ( శుభోదయం న్యూస్):ఉత్పత్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం వలన వినియోగదారుల సంతృప్తి, బ్రాండ్ విధేయతను పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ, ఎఫ్ఎస్ఎంఇ తో కలిసి భారతీయ నాణ్యతా ప్రమాణాలపై(బిఐఎస్) నిర్వహించిన వర్క్ షాప్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమలకు సంబంధించి ఎంఎస్ఎంఇ స్కీమ్ లపై, ఇండస్ట్రీయల్ వ్యూ పేరిట ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ రూపొందించిన పుస్తకాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. సమావేశ అనంతరం ఎంఎస్ఎంఇ పారిశ్రామిక వేత్తలకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాణాలను అమలుచేయడం అనేది నాణ్యతా, భద్రత, వినియోగదారుల నమ్మకం కోణంలో అత్యంత అవసరమేనన్నారు. భారతీయ నాణ్యతా ప్రమాణాలను(బిఐఎస్) అనుసరించడం మూలంగా నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి సహకారం, వినియోదారుల నమ్మకాన్ని పొందడంతోపాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. బిఐఎస్ పై మరింత అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ, మండల స్థాయిలో వర్క్ షాప్ లు ఏర్పాటుచేయదలిస్తే అందుకు సహకరిస్తామన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి జిల్లా యంత్రాంగం నూరుశాతం ప్రోత్సహాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. కొత్త ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఏవిధమైన సహకారానైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాజధాని అమరావతికి అతిచేరువలో ఉన్న ఏలూరు జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే మూడవస్థానంలోకి తీసుకువచ్చేందుకు అన్ని విధాల కృషి జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభించుకోగా నూజివీడులో పార్క్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అదే విధంగా జంగారెడ్డిగూడెం సమీపంలోని తాడువాయిలో కూడా 20 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో కనీసం 20 నుంచి 30 ఎకరాలు ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు కొనసాగుతున్నా యన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రతి 15 రోజులకొకసారి డిఐపిఇసి ద్వారా సింగిల్ విండోలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల ప్రోత్సహకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 100 ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా 60 యూనిట్లను గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి మండలంలో కనీసం 3 ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేసి రానున్న 6 నెలల్లో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ పార్లమెంటు నుండి వర్చువల్ గా మాట్లాడుతూ ఈ రోజు పార్లమెంటు సమావేశాలు ఉండుటవలన ఒక మంచి కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి పరిశ్రమలు రావడానికి కృషి చేస్తామని అన్నారు.పరిశ్రమలు స్థాపనకు మంచి అనుకూలమైన ఏలూరు జిల్లా అని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు,యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే వారు ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహక రాయితీలు, మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు స్థాపనకు శక్తిమేరకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అమరావతి సిఆర్డి ఏ ప్రక్కన ఏలూరు జిల్లా ఉండుట వలన, అన్ని రవాణా సౌకర్యాలు ఉండడంతో పరిశ్రమలు స్థాపనకు,జిల్లా అభివృద్ధి చేసుకునుటకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఔత్సాహికులు,యువ పరిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే భూములు కేటాయింపు, బ్యాంకు ఋణాలు,సబ్సిడీలు, తదితర సౌకర్యాలు కల్పిస్తామని పారిశ్రామిక సోదరులు ముందుకు రావాలని కోరారు. పరిశ్రమలు స్థాపన ద్వారా యువతీ, యువకులకు మెండుగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎఫ్ఎస్ ఎంఇ జాతీయ అధ్యక్షులు ఎపికె రెడ్డి మాట్లాడుతూ వస్తువుల కొనుగోలు విషయంలో భారత ప్రామాణిక సంస్థ బిఐఎస్ నాణ్యతకు నిదర్శనమన్నారు. బిఐఎస్ డైరెక్టర్ శ్రీమతి ప్రేమ్ సజనీ పట్నాల మాట్లాడుతూ పరిశ్రమల్లో నాణ్యతా ప్రమాణాల అమలు, ఐఎస్ఐ మార్పు ప్రాముఖ్యత, బిఐఎస్ సర్టిఫికేషన్ ప్రోసెస్ గురించి వివరించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల ఉత్పత్తి పెరుగుతుందని ఇది దేశ ఆర్ధికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అంతే కాకుండా వ్యర్థాలు, కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణకు సాధ్యపడుతుందన్నారు. బిఐఎస్ శాస్త్రవేత్త డి. వివేక్ వర్ధన్ రెడ్డి పరిశ్రమల్లో బిఐఎస్ నాణ్యతా ప్రమాణాలు ఎందుకు ముఖ్యమైనవి, ఏవిధంగా పాటించాలో సమగ్రంగా వివరించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించడం వల్ల ఉత్పత్తి పెరుగుతుందని తద్వారా కొత్త ఉద్యోగాలు సృష్టించడదానికి దారితీస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎంఇ కన్వీనర్ ఎం. వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల అధికారి పి. సుబ్రహమణ్యేశ్వరరావు, ఎల్ డిఎం డి. నీలాంధ్ర, ఉపకార్మిక కమీషనర్ పి. శ్రీనివాసరావు, కాలుష్యనియంత్రణామండలి ఇఇ వెంకటేశ్వరరావు, స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎన్. జితేంద్ర, పలువురు పారిశ్రామిక వేత్తలు, బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




### తెలుగుదేశం ప్రభుత్వం తోనే సుపరిపాలన సాధ్యం

### మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి





పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం చంద్రశేఖరపురం మండలం పెద్దరాజుపాలెం గ్రామంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వా చేసిన పథకాలను వివరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో జిపిఎస్ లోకేషన్ షేర్ చేస్తూ ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు, దర్శి ఆదినారాయణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ మెడల్ సాధించిన

### కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థిని




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో టి.ఆశ బిఎస్సి డిగ్రీ పూర్తి చేసి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతిలో ఎంఎస్సీ ఎక్స్ టెన్షన్ విభాగంలో అడ్మిషన్ పొంది అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విశ్వవిద్యాలయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది.ఇటీవల జరిగిన స్నాతకోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ గారి చేతుల మీదుగా టి.ఆశ గోల్డ్ మెడల్ అందుకున్నారు.ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన టి.ఆశను కళాశాల వ్యవస్థాపకులు,కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారు, చైర్మన్ కదిరి ప్రకాష్ రావు గారు, సెక్రటరీ కరెస్పాండెంట్ పార్ధసారథి గారు, కళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్న గౌడ్ గారు,మరియు అధ్యాపకులు అభినందించారు.

### అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల

### పేర్లను విడుదల చేసిన అడుసుమల్లి ప్రభాకర్



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బొట్లగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇనాక్టివ్ లో ఉన్న లబ్ధిదారుల లిస్టు బొట్లగూడూరు రైతు సేవ కేంద్రం వద్ద విడుదల చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి , అగ్రికల్చర్ అసిస్టెంట్ సుస్మిత, వెటర్నరీ అసిస్టెంట్ విజయ దుర్గ పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి అని రోడ్డుపై బటాయించిన దళితులు



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన కొమ్ము నరేంద్ర, చిలక ప్రసాద్ వీరిద్దరూ టీ నర్సాపురం అనుమోలు శేఖరం పామాయిల్ తోటలో పామాయిల్ గెలలు కోయటానికి వెళ్లి ప్రమాదపు శాతు విద్యుత్ శాఖకు గురయ్యారు. వీరిద్దరిని తోట యజమాని శేఖరం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా కొమ్ము నరేంద్ర (24) మృతి చెందినటు డాక్టర్లు నిర్ధరించారు. చిలకా ప్రసాద్(35) పరిస్థితి నిలకడగానే ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న జగ్గవరం గ్రామస్తులు చింతలపూడి ప్రభుత్వాసుపత్రి చేరుకొని, పామాయిల్ రైతు అనుమోలు శేఖరం నీ నిలదీశారు, మీరు పనికి తీసుకెళ్లినప్పుడు కరెంటు ఎల్ సి తీసుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కనుక చనిపోయిన కొమ్ము నరేంద్ర కి న్యాయం చేయాలని కోరారు. రైతు అనుమోలు శేఖరం ఏమి సమాధానం చెప్పకపోవడంతో జగ్గవరం గ్రామస్తులు రోడ్డుపై బటాయించి మాకు న్యాయం చేయాలని కోరారు, ఈలోగా చింతలపూడి పోలీసులు మీరు రోడ్డుపై బేటాయించుటకు ఎలాంటి అనుమతి లేదు కనుక మీరు తక్షణం రోడ్డు ఖాళీ చేయాలని కోరారు. కానీ జగ్గవరం గ్రామస్తులు మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, చింతలపూడి పోలీసులు ఎట్టకేలకు రోడ్డుని ఖాళీ చేయించారు. కానీ అనుమతి లేకుండా రోడ్డుపై బేటాయించినందుకు జగ్గవరం గ్రామస్తులపై కేసు నమోదు చేసిన చింతలపూడి పోలీసులు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.



జంగారెడ్డిగూడెం డివిజన్ ఇంచార్జ్ ( శుభోదయం న్యూస్)):ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి ఊర చెరువు దగ్గర తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తుపల్లి డిపో ఏపీ 20 జెడ్0029గల ఆర్టీసీ బస్సు సత్తుపల్లి నుండి ఏలూరు వెళుతుండగా రోడ్డుపై పెద్ద గొయ్యను తప్పించబోగ స్టీరింగ్ కంట్రోల్ అవ్వక పక్కనే ఉన్న మామిడి చెట్టును ఢీ కొట్టిందని తెలిపారు. బస్సులో 30 మంది ప్రయాణించగా వారిలోసుమారు 12 మందికి ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా వారిని108 లో చింతలపూడి గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. మిగతా ప్రయాణికులను వేరే ఆర్టీసీ బస్సులో తరలించారు ప్రస్తుతం ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం లేదు.

### ఆగస్టు 1 న మిర్యాలగూడ లో చేయూత

## పెన్షన్ దారుల జిల్లా మహాసభ

)కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 1 న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ అన్నారు. వి హెచ్ పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నార్కెట్ పల్లి మండల కేంద్రంలోవిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు నక్క అశోక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికిముఖ్య అతిథిగా నార్కెట్ పల్లి మండల ఇంచార్జ్ ఎమ్మార్పీఎస్జిల్లా ప్రధాన కార్యదర్శిఎరసాని గోపాల్ మాదిగ మాట్లాడుతూ “ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 1 న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారుల నల్లగొండ జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు.కావున ప్రతి గ్రామం

శుభోదయం
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
WWW. SUBHODAYAMDAILY.COM
గురువారం -31 - జూలై - 2025

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.

:అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పోరాడే సంఘం 11 0 4 మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నారు

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 11 0 4 యూనియన్ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు టి. జైపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ కార్యదర్శి ఎన్. వెంకటయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సాహపరిత వాతావరణంలో హైదరాబాద్ బైపాస్ రోడ్, గడియారం సెంటర్ నుండి 11 04 వర్ధిల్లాలి అనే నినాదాల హర్ష ద్వానాల నడుమ భారీ బైక్ ర్యాలీతో సమావేశ వేదిక రత్న ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. సర్వసభ్య సమావేశ ప్రారంభానికి ముందుగా రాష్ట్ర అధ్యక్షులు వేమునూరు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అరుణ పతాక ఆవిష్కరణ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ ధ్రుర్యలను 1104 యూనియన్ ఒంటరి పోరాటంతో సమర్థవంతంగా ఎదుర్కొన్న ఫలితంగానే నేటికీ ప్రభుత్వ రంగంగా విద్యుత్తు రంగం కొనసాగుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఏదైనా మేలు జరిగిందంటే అది కేవలం 11 0 4 ఉద్యమ పోరాట ఫలితమే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత విద్యుత్ ఉద్యోగులుగా 1104 యూనియన్ ఆధ్వర్యంలో మన వాదనను గట్టిగా వినిపించామన్నారు. అందులో నల్గొండ విద్యుత్ ఉద్యోగుల పాత్ర గర్వనీయమైన దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేమనూరు వెంకటేశ్వర్లు కార్యనిర్వాహ అధ్యక్షులు కే రాజేందర్ ప్రధాన కార్యదర్శి జి సాయిబాబు అదనపు ప్రధాన కార్యదర్శి జి వరప్రసాద్, . ఆర్ .జనార్ధన్ రెడ్డి,. ఏ వెంకటేశ్వరరావు. వి కృష్ణారావు,. పి. సురేందర్,. సి. వి. అన్నయ్య, సిహెచ్ విద్యాసాగర్ రావు బి వెంకటయ్య , ఎం శ్రీనివాసాచారి డి ప్రభాకర్ ఏ వేణు ఎన్ వెంకన్న ఎం భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు ఎల్ సీతారాములు వేంరెడ్డి రాంరెడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించిన

### -బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గోదావరి

పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం పట్టణంలో నులి పురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం రామచంద్ర పురం సాయి నగర్ కాలనీ లో జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరితో కలిసి ఆయన పాల్గొన మాట్లాడుతు చేతుల పరిశుభ్రత..విద్యార్థి దశలో ఆరోగ్యంను కాపాడు కోవచ్చన్నారు.1నుండి19 ఏండ్ల పిల్లలకు కేంద్రం ప్రతి యేటా నులి పురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) పంపిణీ చేస్తుందన్నారు. ఆరోగ్య, అంగన్వాడీ పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున్న అవగాహన కల్పించాలన్నారు. మాత్రలు అందరూ తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆరోగ్యకర సమాజం నిర్మించేందుకు అందరు కృషి చేయాలన్నారు.విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పోరాడే సంఘం 11 0 4 మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 11 0 4 యూనియన్ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు టి. జైపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ కార్యదర్శి ఎన్. వెంకటయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సాహపరిత వాతావరణంలో హైదరాబాద్ బైపాస్ రోడ్, గడియారం సెంటర్ నుండి 11 04 వర్ధిల్లాలి అనే నినాదాల హర్ష ద్వానాల నడుమ భారీ బైక్ ర్యాలీతో సమావేశ వేదిక రత్న ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. సర్వసభ్య సమావేశ ప్రారంభానికి ముందుగా రాష్ట్ర అధ్యక్షులు వేమునూరు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అరుణ పతాక ఆవిష్కరణ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ ధ్రుర్యలను 1104 యూనియన్ ఒంటరి పోరాటంతో సమర్థవంతంగా ఎదుర్కొన్న ఫలితంగానే నేటికీ ప్రభుత్వ రంగంగా విద్యుత్తు రంగం కొనసాగుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఏదైనా మేలు జరిగిందంటే అది కేవలం 11 0 4 ఉద్యమ పోరాట ఫలితమే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత విద్యుత్ ఉద్యోగులుగా 1104 యూనియన్ ఆధ్వర్యంలో మన వాదనను గట్టిగా వినిపించామన్నారు. అందులో నల్గొండ విద్యుత్ ఉద్యోగుల పాత్ర గర్వనీయమైన దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేమనూరు వెంకటేశ్వర్లు కార్యనిర్వాహ అధ్యక్షులు కే రాజేందర్ ప్రధాన కార్యదర్శి జి సాయిబాబు అదనపు ప్రధాన కార్యదర్శి జి వరప్రసాద్, . ఆర్ .జనార్ధన్ రెడ్డి,. ఏ వెంకటేశ్వరరావు. వి కృష్ణారావు,. పి. సురేందర్,. సి. వి. అన్నయ్య, సిహెచ్ విద్యాసాగర్ రావు బి వెంకటయ్య , ఎం శ్రీనివాసాచారి డి ప్రభాకర్ ఏ వేణు ఎన్ వెంకన్న ఎం భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు ఎల్ సీతారాములు వేంరెడ్డి రాంరెడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## జిహెచ్ఎంసి నిధులకు గండికోడుతు అక్రమ నిర్మాణాలకు

### -సహకరిస్తున్న సర్కిల్ 20 ఉప కమిషనర్

లింగంపల్లి డివిజన్ పరిధిలోని100 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని కాంట్రాక్టర్స్ క్లబ్ కు ఎదురుగా అక్రమ నిర్మాణం రెండంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఏకంగా ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి సెల్లార్ కూడా అనుమతులు లేకుండా నిర్మించారు. అక్రమ నిర్మాణం మూడు అంతస్తులు ఉన్నప్పుడే మేము జిహెచ్ఎంసి సర్కిల్ 20 ఏసిపి వెంకటరమణకి లిఖిత పూర్వకముగా తెలియజేశారు. దాదాపు 25 దినపత్రికలలో ప్రచురించడం జరిగింది. అయినా ఈ అక్రమ కట్టడం ఆరు అంతస్తులు పూర్తి చేసుకొన్నారు. నిర్మాణానికి టీడీఆర్ తీసుకొని నిర్మించినచో ప్రభుత్వానికి దాదాపు 30 లక్షల ఆదాయం వస్తుండే, ఇలాంటి అక్రమ నిర్మాణాలు దాదాపు ఏడు ఎనిమిది వందల అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. నిర్మాణాలకు అన్నింటికీ టిడిఆర్ ఇచ్చినచో దాదాపు 200 కోట్లు జిహెచ్ఎంసికి ఆదాయం వస్తుండే, ఇక్కడ భారీ ఎత్తున జిహెచ్ఎంసి అధికారులు అవినీతికి పాల్పడడంతో ప్రభుత్వ నిధులకు గండిపడుతూ ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు సర్కిల్ 20 జిహెచ్ఎంసి అధికారులపైన పరిశీలించి చర్యలు తీసుకోగలరు అని కోరారు.

## భైంసా గ్రీవెన్స్ డే లో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల

:నిర్మల్ జిల్లా భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గామాల నుంచి వచ్చిన 10 మంది అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## కూల్చిన ఆలయాన్ని పునర్ నిర్మించడమే లక్ష్యం

బంజారా హిల్స్ రోడ్ నెంబర్12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే, వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లతో కలిసి సోమవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ..భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడు కుంటారని అన్నారు. కానీ 70-80 సంవత్సరాల

# కుక్కునూరు లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహణ

## ముఖ్య అతిథులుగా పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు




జంగారెడ్డిగూడెం - డివిజన్ ఇంచార్జ్ -జూలై 30 ( శుభోదయం న్యూస్):కుకునూరులో ఈరోజు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో పాటు మరో 600 పైగా హామీలు ఇచ్చారని హామీలు నమ్మి ప్రజలు పట్టం కడితే ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని తెల్లం బాలరాజు అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన హామీలు నెరవేర్చకపోవడం దారుణం అని అన్నారు తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తానని చెప్పి ప్రజలను ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు ఆడబిడ్డ నిధి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తానని చెప్పి సంవత్సరకాలం దాటిన మూడు సిలిండర్లు ఇవ్వలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఎదవ చేశారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల పథకాలతో పాటు చెప్పని హామీలను కూడా అక్క చెల్లెమ్మల ఖాతాలో నేరుగా పథకాలను జమ చేశారు అని, అలానే నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు అని మరొకసారి గుర్తు చేశారు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనించాలని, అందుకే జగన్మోహన్ రెడ్డి బాబు షిరిడి మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి రీకాలింగ్ మేనిఫెస్టో అని క్యూ ఆర్ కోడ్ పొందుపరిచారని ప్రజలు అందరూ గూగుల్ లోకి వెళ్లి క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టో మొత్తం గూగుల్ తల్లి చూపిస్తుందని దానిని బట్టి ప్రజలే అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వాన్ని కొలదోయాలని బాలరాజు పిలుపునిచ్చారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాడు నేడు అమ్మ ఒడి రైతు భరోసా వసతి దీవెన జగనన్న విదేశీ విద్యా సహాయం ఆరోగ్యశ్రీ ఉంటే అనేక సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు చేయాలని గుర్తు చేశారు ఒక్కొక్క హామీని ప్రజలు మనోభావాలను నమ్ముకుని నిబద్ధతతో అమలు చేయడంలో జగన్ రాజీ పడలేదని తెలియజేశారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఈ మోసపు హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్తపై ఉందని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబానికి మోసపు మాటల వెనుక దాగిన కుట్టడం తెలియజేయాలని పిలుపునిచ్చారు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన చంద్రబాబు కి మళ్లీ అవకాశం కల్పించకూడదని ప్రజలు మరోసారి మోసపోవద్దని అన్నారు మొన్న ఈ మధ్యనే మంత్రిగారి అయినటువంటి అచ్చం నాయుడుమాట్లాడుతూ ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందని అనటం హామీలను ఎగ్గొట్టడమే అని బాలరాజు అన్నారు సంక్షేమ పథకాలు అమలు చేయలేని చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్రంలో నలుమూలల నుండి ఎవరైతే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు యాక్టివ్ గా ఉంటున్నారో వారందరిపై దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇటువంటి నియంత ప్రభుత్వం ఎంతో కాలం నిలవదని ఈరోజు మీరు ఏదైతే చేస్తున్నారో రేపు మళ్లీ మీకు అదే తిరిగి వస్తుందని గుర్తు చేశారు ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదని రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని తెలియజేశారు ఇకనైనా మీ ధరణి మార్చుకోకుండా ఇలానే మా నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అక్రమ కేసులు పెడితే దాడులు చేస్తే ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున రోడ్లెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన అందించామని కూటమి సాకులు చెబుతూ ప్రజల వద్దకు వెళ్తున్నారని అదే సమయంలో మేం చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ బాబు షిరిడి మోసం గ్యారంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి గడప తడతామని గుర్తు చేశారు రాష్ట్రంలో ఉన్న ప్రజలను ఎవరిని అడిగిన తమకు పింఛన్ మాత్రమే అందుతుందని మిగిలిన పథకాలు అందడం లేదని ప్రజలు చెప్తున్నారని అన్నారు 13 నెలలు దాటిన రైతులకు అన్నదాత సుఖీభవ అందలేదని 50 వేలకే పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేశారని ఏం అడిగినా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్, ఎంపీపీ చేబ్రోలు గీతవాణి, కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్ మరియు నాయకులూ, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుభంద విభాగ సంఘాల నాయకులూ తడితరులు పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్ నిర్మాణం చేపట్టాలి

### గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు ధర్నా




జంగారెడ్డిగూడెం డివిజన్ ఇంచార్జ్ ( శుభోదయం న్యూస్):జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ఆగస్టు 4న గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలోని మానవతా కళ్యాణమండపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వామిశెట్టి హరిబాబు అధ్యక్షత వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఆగస్టు 4న గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల ఏలూరు చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టాలని, ఎంపీలు,ఎమ్మెల్యేలు, మంత్రులు,జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని సదస్సులో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే హైవే పనులు అడ్డుకునే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు ప్రభుత్వాలు,అధికారులు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని, రైతులను మోసగించారని తీవ్రంగా విమర్శించారు. రైతుల భూములను




బలవంతంగా లాక్కొని తక్కువ పరిహారం ఇచ్చి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హైవే పనులు వలన రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని పంటలు దెబ్బతిని నష్టపోయారని గుర్తు చేశారు. అయితే సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయకపోవడం వలన తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్బిట్రేషన్ పిటిషన్ల ద్వారా పరిహారం పెంచి ఇస్తామని హామీ ఇచ్చి కొద్దిమందికి కొద్ది పరిహారం పెంచి మిగిలిన రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు. ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ లు, ఉచిత బోర్లు, హైవే కింద నుండి పైపులు, విద్యుత్ లైన్లు వంటి అనేక సమస్యలు పరిష్కారం చేయకపోవడం వలన రైతులే కాకుండా ప్రజలందరూ ఇబ్బందులు చెప్పారు. చింతలపూడి,టి నర్సాపురం,, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి తదితర మండలాల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వలన తలెత్తున సమస్యలు అన్నింటిని పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు వామిశెట్టి హరిబాబు, అల్లూరి రామకృష్ణ, దేవరపల్లి సత్యనారాయణ, శీలం రామచంద్రరావు, ఎలికె తాతారావు, వందనపు సాయిబాబా,కె.నాగేశ్వరావు, కె.రంగారావు, జి.నర్సిరెడ్డి, బొడ్డు రాంబాబు, పి.శ్రీహరి తదితరులు మాట్లాడుతూ సర్వీస్ రోడ్ లేకపోవడం వలన గ్రామాల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. హైవే పనులు పూర్తి చేసుకుని చేతులు దులుపుకోవడం వలన భవిష్యత్తులో ప్రజలు,రైతులు అనేక ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి పోరాడుతాం అని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కదిలి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇతర హైవేలుకున్న విధంగానే సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల ధర్నా. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కారం కోరుతూ సదస్సుకు ముందుగా గురవాయిగూడెంలో రైతులు ధర్నా చేపట్టారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులను ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం,టీ నర్సాపురం, చింతలపూడి, కొయ్యలగూడెం, దేవరపల్లి, గోపాలపురం మండలాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వాదం - అనువాదం

స్వతంత్ర రచయితా, అనువాదకుడా %-% ఎవరు గొప్ప అని ప్రశ్నిస్తేబీ ఎవరైనా స్వతంత్ర రచయితే నంటారు, రచయిత లేకుండా అనువాదకుడు ఉండనే ఉండడు కనుక ఎప్పుడైనా స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానం. 'అనువాద' మనడంలోనే ఆ సూచన ఉంది. 'ఒకరు చెప్పిన దానిని వేరొక భాషలో తిరిగి చెప్పడ'మని ఆ మాటకు వ్యుత్పత్త్యర్థం. క్రియలో చూస్తే, అనువాదకుడు స్వతంత్ర రచయితకు సమవుజ్జీ అనే కాక, కొన్ని విషయాల్లో అతణ్ణి మించగలడని కూడా అనిపిస్తుంది. అయినాసరే, మూల రచనను అందించిన స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానమూ, అనువాదకుడిది ద్వితీయస్థానమేనంటారాబీ అనువాదకుడిది మరీ తక్కువ స్థానమేమీ కాదని గుర్తిస్తే చాలు!. స్వతంత్ర రచనా, అనువాదమూ సృష్టీ, పునఃసృష్టి లాంటివి. సృష్టి గొప్పదా, పునఃసృష్టి గొప్పదా అంటేబీ దేని గొప్ప, దేని కష్టాలు, దేని సౌలభ్యాలు దానికే ఉన్నాయి. సృష్టిలో సృజనశక్తి కీలకమవుతుంది కనుక ఆ మేరకు దాని స్థానం దానిదే, ఎంతైనా అనువాదం అనుసృజన మాత్రమే. అయితే సృష్టిలో ఉన్న ఒక సౌలభ్యమేమిటంటే, అది ఇంకొకదాన్ని అనుసరించాల్సిన అవసరం లేదు కనుక, ఏది ఎలా ఉండాలో, ఎంతవరకు ఉండాలో నిర్ణయించుకునే అపరిమిత స్వేచ్ఛ దాని కుంటుంది. అనువాదకునికి లేనిదదేబీ మూలరచన విధించిన హద్దులకు లోబడే తన అనుకృతిని తీర్చి ఒప్పించి మెప్పించవలసిందే. ఆ కోణంలో, అనువాదమనేది నెత్తిమీద కలశాలను పెట్టుకుని, పళ్ళెం అంచుల మీద చేసే నృత్య విశేషం లాంటిదైతే, మూలరచన నిర్నిబంధ, స్వేచ్ఛానర్తనం. అనువాదమంటే ఒక భాష నుంచి ఇంకొక భాషలోకి తేవడమే కదా అనుకుంటాంబీ అందుకూ కొంత నేర్పూ, శ్రమా అవసరమే కానీ, ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ దానిని మరింత సులభ తరం చేసిందని కూడా అనుకుంటున్నాం. అయితే, అనువాదమంటే కేవలం భాషానువాదమే కాదన్న సంగతి అనువాదంలోకి తలదూర్చితేనే అర్థమవుతుంది. భాషానువాదం పైకి కనిపించే తొలిమెట్టు మాత్రమేబీ దానికి పైన కనిపించని మెట్లు చాలా ఉంటాయి. వాటిని కూడా మనోనేత్రంతో దర్శించి వాటి మీదుగా తన అనుకృతిని చివరి మెట్టు దాకా ఒడుపుగా నడిపించి మూలాన్ని మరిపించడంలోనే అనువాదకుడి ప్రతిభ పండుతుంది. అంటే, అతను భాషనే కాక మూలరచయిత శైలీ, శిల్పం, భావం సహా సమస్త రచనాంగాలనూ అనువదిస్తాడుబీ అంతిమంగా మూలరచయిత హృదయాన్నీ, మేధనూ అనువదిస్తాడుబీ అలా తనే మూల రచయిత అయి పోతాడు. ఇది మాంత్రికులు చెప్పే పరకాయ ప్రవేశానికేమాత్రం తక్కువ కాదు. ఎంత కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చినా ఈ సహజ మేధకు ప్రత్యామ్నాయమవుతుందా అన్నది సందేహమే. ఇంతకీ సారాంశమేమిటంటే, మూల రచయితది ఏకపాత్రాభినయమైతే, అనువాదకుడిది ద్విపాత్రాభినయంబీ అతని(లేదా ఆమె)లో అనువాదకుడు, మూల రచయితా ఇద్దరూ ఉంటారన్న మాట. అలా చూసినప్పుడు ప్రతిభలో అనువాదకుడు మూల రచయితకు దాదాపు సమానుడవుతాడుబీ అదే అతను పడే పరిశ్రమకు వస్తే, అది ద్విగుణితమూ, త్రిగుణితమూ కూడా అవుతుంది. ఆ విధంగా, స్వతంత్ర రచయిత ప్రథమ గణ్యుడే కానీ, అనువాదకుడు అగస్త్య భ్రాతేమీ కాదు. ఆధునిక కాలానికి వస్తే, దేశీయంగా, విదేశీయంగా కూడా బహు భాషా సాహిత్యాలు, సాహిత్య ప్రక్రియలతో పరిచయం పెరిగి, అనువాద రంగం బహుముఖాలుగా అభివృద్ధి చెందడం చూస్తు న్నాం. కాకపోతే, అనువాదంలో మెళకువలు, ప్రమాణాలు, ఎదుర్కొనే క్లిష్టతా మొదలైన విష యాల్లో ప్రాచీనులు, ఆధునికుల అవగాహనలో పెద్ద తేడా లేకపోవడం ఒక విధంగా ఆశ్చర్యకరమే. అసలు తెలుగు సాహిత్యం నన్నయ భారతానువాదంతో ప్రారంభమవడమే ఒక విశేషమనుకుంటే, అనువాదంలోని క్లేశాన్ని గుర్తించి చెప్పిన తొలి అనువాదకుడు కూడా నన్నయే కావడం మరో విశేషం. అనువాదమంటే కేవలం భాషానువాదం కాదు కనుకనే, 'గహనమైన అర్థాలనే జలాలతో నిండిన భారతమనే మహాసముద్రాన్ని చివరిదాకా ఈదడం బ్రహ్మకైనా సాధ్యమవుతుందా? అయినా నాకు చేతనైన మేరకు ప్రయత్నిస్తా'నని చెప్పుకుని ముందే జాగ్రత్తపడతాడు. భట్ట హర్షుని 'నైషధ' కావ్యాన్ని 'శృంగార నైషధము' పేరిట అనువదిస్తూ శ్రీనాథుడు నిర్దేశించిన ప్రమాణాలు త్రికాలాలలోనూ శిరోధార్యాలే. 'శబ్దాన్ని అనుసరించి, అభి ప్రాయాన్ని గుర్తించి, భావాన్ని ఉపలక్షించి, రసాన్ని పోషించి, అలంకారాన్ని భూషించి, ఔచిత్యాన్ని ఆదరించి, అనౌచిత్యాన్ని పరిహరించి మూలానుసారంగా రచిస్తా'నంటాడాయన. అలా 'మూలానుసారంగా' అనువదించడం కూడా ఒక సార్వకాలికమైన ప్రాథమిక విధేనను కుంటే, 'స్వేచ్ఛానువాదం', 'సంక్షిప్తానువాద' మనేవి మూలాతిక్రమణలే కావచ్చుబీ సరే, అది వేరే ముచ్చట. ఏ రెండు భాషల నిర్మాణమూ ఒకేలా ఉండాలని లేదు కనుక ఒక్కోసారి మూలం నుంచి పక్కకు జరగడమూ అనివార్యమవుతుంది, నిజమే కానీ, అలాంటివి మినహాయింపులు మాత్రమే, నిబంధన మాత్రం మూలానుసరణమే! అసలు దేనికైనా తప్పనిసరి ముడిసరకు ప్రతిభే అనుకున్న పుడు స్వతంత్రమా, అనువాదమా అన్న చర్చ పక్కకు తప్పుకుని అనువాదమే స్వతంత్ర రచన లానూ భాసించవచ్చు.

# భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాంబ్

**25 శాతం సుంకాలు**

**రష్యాతో వ్యాపారం చేస్తున్నందుకు అదనంగా జరిమానా కూడా...**

**ఆగస్టు 1 నుంచి అమల్లోకి నిర్ణయాలు: ట్రంప్ ప్రకటన**

**మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యం... మండిపడ్డ కాంగ్రెస్, విపక్షాలు**

**దేశ ప్రయోజనాలను కాపాడతాం: కేంద్రం**





ప్రభావాన్ని సమీక్షిస్తున్నాం: కేంద్రం భారత్‌పై 25 శాతం సుంకాల విధింపు, రష్యాతో వర్తకం చేస్తున్నందుకు జరిమానా ప్రకటన తాలూకు ప్రభావాన్ని మదింపు చేస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. ఈ విషయంలో దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. "ఇరు దేశాలకూ ఆమోదనీయ, లాభదాయక రీతిలో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కట్టుబడి ఉన్నాం. కొద్ది నెలలుగా ఆ దిశగాఅత్యున్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి"అని గుర్తు చేసింది. వీటిలో భాగంగా ఆరో రౌండ్ చర్చల నిమిత్తం అమెరికా బృందం ఆగస్టు 25న భారత్ రానుంది.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంత న్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు.

"భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది"అంటూ ఆక్షేపించారు. అదే జరిగితే రష్యాతో వాణిజ్యం చేస్తున్నందుకు అమెరికా నుంచి జరిమానా ఎదుర్కోనున్న తొలి దేశం భారతే అవుతుంది. భారత్‌తో వర్తక ఒప్పందం నిమిత్తం అమెరికా బృందం ఆగస్టు 25 నుంచి భారత్‌లో పర్యటించనుందని కేంద్రం ప్రకటించిన మర్నాడే ట్రంప్ నుంచి అనూహ్యంగా సుంకాల పోటు నిర్ణయం వెలువడటం గమనార్హం. ఈ దెబ్బకు రూపాయి విలువ గత మూడేళ్లలో అత్యధికంగా బుధవారం ఏకంగా 89 పైసలు పతనమైంది. అమెరికా డిమాండ్లకు తలొగ్గేలా భారత్‌పై ఒత్తిడి పెంచడమే ట్రంప్ ప్రకటన ఉద్దేశమని భావిస్తున్నారు.

ఇటీవలి కాలంలో జపాన్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్‌పై కూడా ట్రంప్ ఇలాంటి ఒత్తిళ్లే తెచ్చి అమెరికాకు అనుకూలంగా ఒప్పందాలు కుదుర్చుకుందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. గతంలో చైనాపై కూడా ఇలాగే ట్రంప్ అడ్డగోలుగా టారిఫ్‌లను ప్రకటించడం, చివరికి వెనక్కు తగ్గడం తెలిసిందే. భారత చమురు దిగుమతుల్లో కేవలం 0.2 శాతంగా ఉన్న రష్యా వాటా ఉక్రెయిన్‌తో ఆ దేశం యుద్ధానికి దిగిన అనంతరం ఏకంగా 35 నుంచి 40 శాతానికి పెరిగింది. అయితే ఇప్పటికీ రష్యా నుంచి అతి పెద్ద చమురు దిగుమతిదారుగా చైనాయే నిలుస్తోంది. ఆ దేశంపై మాత్రం ట్రంప్ ఎలాంటి జరిమానాలు విధించలేదు. ట్రంప్ సుంకాల నిర్ణయంపై భారత పరిశ్రమల రంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

ట్రంప్ ప్రకటించిన 25 శాతం సుంకాలు ఇప్పటికే అన్ని దేశాలతో పాటు భారత్‌పైనా అమల్లో ఉన్న 10 శాతం బేస్‌లైన్ టారిఫ్‌లకు అదనమా, కాదా అన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. అన్ని దేశాలపై 10 శాతం టారిఫ్ ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వచ్చింది. దీనికి అదనంగా స్టీల్, అల్యుమినియం దిగుమతులపై 50 శాతం, ఆటో రంగంపై 25 శాతం అదనపు సుంకాలను కూడా ట్రంప్ విధించారు. ట్రంప్ ప్రకటన వెలువడ్డ కాసేపటికే కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ జరిపి పరిస్థితిని సమీక్షించారు.

### ఏప్రిల్లో 26 శాతం సుంకాలు

భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఖరారు కాలేదని మంగళవారమే ట్రంప్ మీడియాకు చెప్పడం తెలిసిందే. 25 శాతం టారిఫ్ విధించనున్నట్టు అప్పుడే ఆయన సంకేతాలిచ్చారు. 20 నుంచి 25 శాతం దాకా టారిఫ్‌లు విధిస్తారా అని మీడియా ప్రశ్నించగా, అలాగే భావిస్తున్నట్టు బదులిచ్చారు. గత ఏప్రిల్ 2న భారత్‌పై 26 శాతం టారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. కొద్ది రోజులకే ఆ నిర్ణయం అమలును 90 రోజుల పాటు, అంటే జూలై 9 దాకా, అనంతరం ఆగస్టు 1 దాకా వాయిదా వేశారు. అమెరికా, భారత్ నడుమ వాణిజ్య ఒప్పందం నిమిత్తం అత్యున్నత స్థాయి బృందాల నడుమ ఇప్పటికే ఐదు రౌండ్ల పాటు చర్చలు జరిగాయి.

అతి పెద్ద వాణిజ్య భాగస్వామి

2021%-%25 నడుమ భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. భారత మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా 18 శాతం. అమెరికాతో భారత్‌కు 2022%-%23లో 27.7 బిలియన్లు, 2023%-%24లో 35.32 బిలియన్లు, 2024%-%25లో 41 బిలియన్ డాలర్ల మేరకు వాణిజ్య మిగులు నమోదైంది. 2024%-%25లో భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 186 బిలియన్ డాలర్ల మేర నమోదైంది. వీటిలో భారత్ 86.5 బిలియన్ డాలర్ల మేర వస్తువులను ఎగుమతి చేయగా, 45.3 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అమెరికా నుంచి దిగుమతి చేసుకుంది. సేవల రంగంలో అమెరికాకు 28.7 బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు జరిపింది. 25.5 బిలియన్ డాలర్ల మేరకు దిగుమతులు చేసుకుంది.

మొత్తమ్మీద అమెరికాతో వాణిజ్యంలో భారత్ 44.4 బిలియన్ డాలర్ల మిగులు నమోదు చేసింది. ఇది ట్రంప్‌కు కంటగింపుగా మారింది. అందుకే ఇలా పదేపదే టారిఫ్‌ల కత్తి దూస్తున్నారు. 2024లో అమెరికాకు భారత ఎగుమతుల్లో డ్రగ్ ఫార్ములాలు%-%బయోలాజికల్స్ (8.1 బిలియన్లు), టెలికాం పరికరాలు (6.5 బిలియన్లు), అరుదైన రాళ్లు (5.3 బిలియన్లు) పెట్రోలియం ఉత్పత్తులు (4.1 బిలియన్లు), వాహనాలు%-%ఆటో పరికరాలు (2.8 బిలియన్లు), బంగారం%-%ఇతర లోహాలు (3.2 బిలియన్లు) రెడిమేడ్ దుస్తులు, కాటన్ తదితరాలు (2.8 బిలియన్లు) ఇనుము, స్టీల్ ఉత్పత్తులు (2.7 బిలియన్లు) ప్రధానమైనవి. అమెరికా నుంచి దిగుమతుల్లో ప్రధానంగా చమురు (4.5 బిలియన్లు), పెట్రో ఉత్పత్తులు (3.6 బిలియన్లు), బొగ్గు, కోక్ (3.4 బిలియన్లు), వజ్రాలు (2.6 బిలియన్లు), ఎలక్ట్రిక్ యంత్రాలు (1.4 బిలియన్లు), విమాన, రాకెట్ల విడిభాగాలు (1.3 బిలియన్లు), బంగారం (1.3 బిలియన్లు) ఉన్నాయి.

మోదీతో ట్రంప్ స్నేహానికి ఇదీ ఫలం!: విపక్షాల ధ్వజం

భారత్‌పై 25 శాతం టారిఫ్‌ల విధింపు మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యమేనంటూ విపక్షాలు దుయ్యబట్టాయి. మోదీతో స్నేహానికి ట్రంప్ ఏ మాత్రమూ విలువ ఇవ్వడం లేదనేందుకు ఇది తాజా నిదర్శనమని ఎద్దేవా చేశాయి. మోదీపై ట్రంప్ తారీఫ్ (పొగడ్తలు), హౌడీ మోడీ వంటి నినాదాలు ఎందుకూ కొరగానివని తేలిపోయిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. భారత్%-%పాక్ యుద్ధాన్ని ఆపానని ట్రంప్ 30సార్లకు పైగా చెప్పుకున్నారు. పాక్ ఆర్మీ చీఫ్‌కు వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఇచ్చారు. ఐఎంఎఫ్ నుంచి భారీ ఆర్థిక సహాయ ప్యాకేజీ ఇప్పించారు. ఇన్ని చేస్తున్నా మౌనంగా భరిస్తే బహుశా ట్రంప్ నుంచి స్పెషల్ ట్రీట్‌మెంట్ లభిస్తుందని మోదీ ఆశపడ్డారు. కానీ అలా జరగలేదు"అన్నారు. కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నుంచి స్ఫూర్తి పొంది అమెరికా అధ్యక్షుని నిర్ణయాలను దీటుగా ఎదిరించాలని మోదీకి సూచించారు. టీఎంసీ, డీఎంకే, ఆర్జేడీ, వామపక్షాలు తదితరాలు కూడా మోదీ ప్రభుత్వానిది ఘోర వైఫల్యమంటూ నిందించాయి. ఇది భారత్‌కు తీవ్ర అవమానమని అభిప్రాయపడ్డాయి.



# చరిత్రలోనే అత్యంత ఎత్తైన సునామీ




సునామీ.. 2004 డిసెంబర్ 26వ తేదీన హిందూ మహాసముద్ర తీర దేశాల్లో విధ్వంసం సృష్టించే దాకా ఈ విపత్తు గురించి సామాన్య ప్రజలకు పెద్దగా తెలియదు. తాజాగా రష్యాలో సంభవించిన భారీ భూకంపం, సునామీ హెచ్చరికల నేపథ్యంలో ఫసిఫిక్ తీరంలోని 30 దేశాలు గజగజ వణికిపోతున్నాయి. రాకాసి అలలు తీర ప్రాంతాలను ఇప్పటికే పలు ప్రాంతాలను ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో చరిత్ర ఇప్పటిదాకా చవిచూసిన శక్తివంతమైన సునామీ ఏదో చూద్దాం..

పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్.. భూకంపాలు, అగ్నిపర్వతాలు ఎక్కువగా సంభవించే ప్రాంతం. ఈ రీజియన్‌లో ఉన్న రష్యా కామ్చట్కా ద్వీపకల్పం వద్ద రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత భూకంపం సంభవించి.. పసిఫిక్ తీర దేశాల అంతటా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. జపాన్, అలాస్కా, హవాయి వంటి ప్రాంతాల్లో అలలు 3-4 మీటర్ల(9-13 అడుగుల) ఎగసిపడ్డాయి. ప్రపంచంలో ఇప్పటిదాక సంభవించిన శక్తివంతమైన భూకంపాల లిస్ట్‌లో.. ఇవాళ్టి రష్యా భూకంపానికి ఆరో స్థానం దక్కింది. అయితే..

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సునామీల జాబితాను ఓసారి పరిశీలిస్తే..

2004.. ఇండోనేషియా (సుమాత్రా)లో సంభవించిన 9.1 తీవ్రత భూకంపం. ఈ భూకంపం ధాటికి సునామీ 13 దేశాల తీరాలను ముంచెత్తి 2,30,000 మందిని బలిగొంది. 2011.. 9.0 తీవ్రతతో సంభవించిన భూకంపం జపాన్ (టోహూకు) తీరాన్ని ముంచెత్తించింది. ఈ ధాటికి ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించడంతో పాటు 18,500 మంది మృతి చెందారు. 1960.. చిలీ (వాల్డివియా) 9.5 తీవ్రతతో భూకంపం. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భూకంపం ఇది. ఈ ప్రభావం పసిఫిక్ మహాసముద్రం అంతటా కనిపించింది. 1883.. ఇండోనేషియా (క్రాకటోవా) అగ్నిపర్వత విస్ఫోటనం ధాటికి బారీ అలలు ఎగసిపడ్డారు. మొత్తం 36,000 మంది మృతి చెందారు. ఈ పేలుడు శబ్దం.. 4,800 కిలోమీటర్ల దూరం దాకా వినిపించింది!!. సునామీ అనేది జపనీస్ భాషకు చెందింది. దానికి అర్థం హార్బర్ కెరటం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు 100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి.సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్‌తో ఇది సమానం.ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పుమరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. పసిఫిక్ మహాసముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి.

1896.. జపాన్ (సాన్‌రికు)లో 8.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. 125 అడుగుల అలలు ఎగసిపడ్డాయి. ఈ సునామీ ధాటికి 22,000 మంది మృతి చెందారు. ఈ సునామీ ప్రభావంతో.. హవాయిలో 25 అడుగుల ఎత్తు మేర అలలు ఎగసిపడ్డాయి.

చరిత్రలోనే అత్యంత ఎత్తైన సునామీ(%వీవస్త్రుు ు౦బఋఎఱ%).. 1958 అలాస్కా (లిటుయా బే)లో జులై 9వ తేదీన సంభించింది. రిక్టర్ స్కేల్‌పై 7.8 నుంచి 8.3 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ధాటికి.. 914 మీటర్ల (3000 అడుగుల) నుంచి కొండచరియలు విరిగిపడ్డాయి. 90 మిలియన్ల టన్నుల రాళ్లు ఒక్కసారిగా గిల్‌బర్ట్ ఇంటెల్ ఉపనదిలోకి పడిపోయాయి. దీంతో ఓ పెద్ద కొండ ఎత్తు మేర నీరు అలలాగ ఎగసిపడింది. సుమారు 1,720 అడుగుల (524 మీటర్లు) అల.. లిటుయా బేను ముంచెత్తింది. ఇది న్యూయార్క్ ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ కంటే ఎక్కువ!. ఇదే ప్రాంతంలోని లిథుయా గ్లేసియర్ (%వాఙబఋ +శ్రీఋఎఱవతీ%) వద్ద కొంత మంచు కూడా విరిగినట్లు ప్రత్యక్ష సాక్షుల వివరాలు చెబుతున్నప్పటికీ.. ప్రధాన అలను ఏర్పరచినది రాళ్ల పతనం మాత్రమే. అయితే ఇక్కడ జనసాంద్రత.. అదీ ఆ సమయంలో తక్కువగా ఉండేది. అందుకే మెగా సునామీ ముంచెత్తినా కేవలం ఐదుగురే మరణించారు. వీళ్లంతా పడవలో ప్రయాణిస్తుండగా మృత్యువాత పడ్డారు. అయితే మరో ఇద్దరు అనూహ్యంగా ఈ విలయం నుంచి ప్రాణాలతో బయటపడడం గమనార్హం.

**1868.. పెరూ(చిలీ) 8.5 తీవ్రత భూకంపంతో సునామీ ముంచెత్తి 25,000 మందిని బలిగొంది. ఇది కూడా హవాయిపై ప్రభావం చూపెట్టింది.**

1755.. పోర్చుగల్ (లిస్బన్)లో 8.5%-%9.0 భూకంపం సంభవించింది. 3 నుంచి 6 నిమిషాలపాటు భూమి కంపించింది. 40 నిమిషాల తర్వాత.. భారీ అలలతో అట్లాంటిక్ మహాసముద్రం అల్లకల్లోలంగా మారింది. సునామీ ముంచెత్తడంతో 50,000 మంది మృతి చెందారు. యూరోప్ అంతటా, అలాగే కరేబియన్ దీవులు, బ్రెజిల్‌ను ఈ సునామీ ప్రభావం తాకింది. ఈ భూకంప సునామీ చరిత్రలోనే తత్వవేత్తల రచనలతో.. అత్యంత విధ్వంసకరమైన ప్రకృతి విపత్తుగా నిలిచిపోయింది ఇది.

## సికింద్రాబాద్ గణపతి దేవాలయం హుండీ లెక్కింపు



సికింద్రాబాద్ : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర లోని అత్యంత మహిమాన్వితమైన గణపతి దేవాలయంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ఈవో,చేర్మెన్ మరియు ధర్మకర్తల సమక్షంలో లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయం 33,99,583 రూపాయలు, అన్నదానానికి సంబంధించి



25,285 రూపాయలు మొత్తం హుండీ ఆదాయం 34,24,868 రూపాయలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఈవో రామకృష్ణ, చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ధర్మకర్తలు ముఖేష్ యాదవ్, నరేష్, సాయికుమార్, సంతు, జాజుల క్రాంతి, బట్టు బిక్షపతి, పిల్లి ప్రభాకర్, నరేందర్, వందన, నంది కంటి నాగమణి, ఇన్స్పెక్టర్ శ్రీదేవి, సూపరింటెండెంట్ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ రామచంద్ర, అర్చక స్వాములు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కీసరలోని గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మిక్కినినేని మనుచౌదరి

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ప్రతినిధి : కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజానాన్ని పెంపొందించుకొనుటకు విద్యార్దులకు తగిన మౌళిక సదుపాయాలు కల్పించా లని, నాణ్యమైన, పరిశుభ్ర మైన ఆహారాన్ని అందించా లని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కినినేని మనుచౌదరి, ప్రిన్స్ పల్ ను ఆదేశించారు. బుధవారం ఆయన కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, విద్యార్థులతో ముచ్చటించారు. యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ పుస్తకాలను అందించారా లేదా అని ఆరా తీసారు. హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తు న్నారా...? వసతి గృహంలో అందుతున్న విద్య బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్దులు చదువుకున్నారు..? ఇంటర్, 10వ తరగతిలో గత సంవత్స రం కంటే ఈ విద్యా సంవత్స రంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్,కళాశాల సిబ్బందిని ఆదేశించారు.

సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. పరిసర ప్రాంతాల్లో లైట్స్ లేవని, తద్వారా విద్యార్దులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా, లైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలని , అలాగే, పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ను, కలెక్టర్ ఆదేశించారు. విద్యార్దులకు మారుతున్న టెక్నాలజీపై అవగాహన కల్పిస్తూ నైపుణ్య సామ ర్థ్యాన్ని పెంపొందించాలని సంబందిత భోదన సిబ్బందికి సూచించారు. తదనుగుణంగా కంప్యూట ర్లను సమకూర్చుకోవాలని ఆయన సూచించారు.



అనంతరం తరగతి గదులను అయన పరిశీలిస్తూ, 10వ, తరగతి విద్యార్దులతో ముచ్చటించారు. గణిత శాస్త్రాన్ని భోదిస్తూ, విద్యార్దుల పరిజానాన్ని పరిశీలించడానికి విద్యార్ధు లతోనే బ్లాక్ బోర్డు పై లెక్కలు వేసి సమాదానాలను రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సబెక్టులలో పట్టు సాధిస్తేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించ గలరని ఆయన విద్యార్దులకు తెలిపారు. తదుపరి ఆయన వంటగదిని పరిశీలించారు.నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన ఆహార పదార్ధాలను తయారు చేయాలని వంట చేసే వాళ్ళ కు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్ధులతో కలిసి, జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్దలను విద్యార్ధు లు సక్రమంగా తినేవిధంగా క్రమం తప్పకుండా పర్యవే క్షించాలన్నారు

లిఫెర్టిలైజర్ షాపును పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనంతరం కీసర లోని ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ షాపును ఆయన పరిశీలిస్తూ, స్టాక్ రిజిష్టర్‌ను ప్రకారము ఎంత ఓకే కదా ఎరువులు, క్రిమిసహాకార మందులు కంపెనీల వారిగా ఎంత నిల్వ ఉన్నదని కలెక్టర్ పరిశీలిం చారు. అదే విధంగా ఎరువు లు ఎక్కడ నుండి సరఫరా అవుతాయని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, షాపు సిబ్బందితో మాట్లాడు తూ యూరియానే రైతులు అధిక మొత్తంలో వినియోగి స్తున్నందున, ఇతర ఎరువుల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన లేనందున దానికి అనుగుణంగా రైతులందరికి ఎరువులు, పురుగు మందులు వినియోగించడం పై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే నకిలీ మందులు, ఎరువులు విక్రయించకుండా వ్యవసా య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి, జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్, ప్రిన్సిపల్ టి. మహాలక్ష్మీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, వ్యవసాయ శాఖ అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహితీ వినీలాకాశంలో ధృవతార 'సినారె'

### మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, తెలుగు సాహితీవేత్త ,జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారే) అనేక రచనలు సమాజాని ప్రభావితం చేసేలా ఉండేవని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం తెలుగు సాహితీవేత్త ,జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినారే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తమ పూర్వ కరీంనగర్ జిల్లా హనుమాజీపేట గ్రామానికి చెందిన సీ.నారాయణ రెడ్డి పద్య ,గేయ కావ్యాలు, చలన చిత్ర గీతాలు,యాత్ర కథనాలు, సంగీతం, నృత్య రూపకాలు, విమర్శన గ్రంధాలు రాశారని తెలిపారు. ఆయన రాసిన విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం లభించిందని చెప్పారు. సినారె రచించిన అనేక రచనలు సమాజాన్ని మేలుకొలిపేలా ఉండేవని తెలిపారు. ఆయన మూడు వేలకు పైగా సినిమా పాటలు రాశారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. ఆయన పాండిత్యం తెలుగు భాషాభివృద్ధికి చేసిన విశేష కృషి సినారెను తెలుగు సాహితీ వినీలాకాశంలో ధృవతార గా నిలిపిందన్నా రు. ఆయన రాజ్యసభ సభ్యుడి తో పాటు ఎన్నో గొప్ప గొప్ప పదవులు అలరించి విశిష్ట సేవలందించారని ఆయన సేవలను మంత్రి కొనియాడారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అక్కారపు రత్నకుమార్

### ప్రజలకు ప్రభుత్వానికి వాధిగా ప్రజల సమస్యలపై ప్రచారంలో ఉండాలి

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అక్కారపు రత్నకుమార్




కొత్తగూడెం జూలై 30 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా స్థాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు హాజరై నూతన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుల ఎన్నిక నిర్వహించారు. నూతన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అక్కారపు రత్న కుమార్, జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పాత్రికేయ రంగం అనేది సమాజంలో 4వ స్తంభంగా ఉందని, సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని, ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు, నైతిక విలువలు, గౌరవం ప్రాధాన్యత పాత్రికేయులకే ఉందని, ప్రతీ ఒక్కరూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలపై ప్రతిరోజు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అనంతరం సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాలపై సుదీర్ఘ చర్చల్లో భాగంగా సమావేశంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని, పాత్రికేయులు ఎదురవుతున్న సమస్యలపై ఎలా స్పందించాలో, సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతపై చర్చించి, పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నూతనంగా అధ్యక్షులు అయిన సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పాత్రికేయులు అధ్యక్షులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలలో పత్రికలలో పనిచేస్తున్న జిల్లా స్థాయి రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ, జక్కుల పాల్గున, సతీష్, వాసు, శ్రీమన్నారాయణ, ప్రవీణ్ సామల, పోలయ్య, నవీన్, కనకరావు, శ్రీనివాస్, కౌశిక్, సందీప్, సత్యనారాయణలు పాల్గొన్నారు..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వ్యవసాయం మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు..

### ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు బీజేపీ అధ్యక్షుడు ఎలా అయ్యారు...?

### రావాల్సిందాని కన్నా తక్కువగా ఎరువులు రావడం వల్లే రాష్ట్రంలో ఇబ్బందులు

### - మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రాష్ట్రాలకు ఎరువుల సరఫరా ఎక్కడ నుండి వస్తుంది..? ఎవరు చేస్తారు అనే కనీస అవగాహన కూడా లేకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా విమర్శించారు. ఎరువులు రాష్ట్రాల్లో తయారు అయినప్పటికీ అవి రాష్ట్రాల అవసరాల మేరకు తగిన సరఫరా పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా ఎరువులు డిమాండ్ కి తగిన విధంగా సప్లై లేకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులకు ఎరువుల ఇబ్బందులు తలెత్తుతున్నా యని మంత్రి తెలిపారు. తెలంగాణకు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, ఇప్పటి వరకు 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు తెలంగాణ కి వచ్చిన యూరియా వివరాలు చూసినట్లయితే.., ఏప్రిల్ 2025 లో 1.70 ఎల్ఎంటీ



యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.21 ఎల్ఎంటీ మాత్రమే (29%లోటుతో) సరఫరా చేయబడిందన్నారు. మే 2025 లో 1.60 ఎల్ఎంటీ

యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.88 ఎల్ఎంటీ

మాత్రమే సరఫరా చేయబడిందన్నారు (45% లోటు). జూన్ 2025 లో 1.70 ఎల్ఎంటీ యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.98 ఎల్ఎంటీ మాత్రమే సరఫరా చేయబడిందన్నారు (42 % లోటు).జూలై 1.60 ఎల్ఎంటీ యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.28 ఎల్ఎంటీ యూరియా సరఫరా మాత్రమే జరిగింది (20% లోటు). ఈ సంవత్సరంలో మొత్తం ఏప్రిల్ నుండి జూలై వరకు 6.60లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రణాళిక చేయబడగా 4.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయబడిందన్నారు. ఇంకా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిం దని చెప్పారు. నెలవారి సరఫరా లోటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 8 వ తేదీన కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రిని కలసి తెలంగాణ ఎరువుల సరఫరా లోటు పై విజ్ఞప్తి చేశారని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలుమార్లు విజ్ఞప్తి చేశారని తెలిపారు. రాష్ట్రంలో రోజువారి యూరియా అమ్మకాలు సగటున 10 వేల - 13 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉన్నాయని వివరించారు. ఇప్పటి వరకు తెలంగాణకు వచ్చిన యూరియా 4.35 లక్షల మెట్రిక్ టన్నులు అయితే, బీజేపీ అధ్యక్షులు 12.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రైతుల విషయంలో రాజకీయాలు చేయడం మాని కేంద్ర మంత్రులు ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఇకనైనా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి కోరారు.

ప్రజాపాలన ప్రభుత్వంలో తెలంగాణ రైతాంగానికి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. 'సుప్రీం' తుది తీర్పు నేడు



ఢిల్లీ: తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో నేడు(గురువారం) సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించనుంది. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల అనర్హతపై రేపు(జులై 31) తుది తీర్పును వెలువరించనుంది. ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆ 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం రేపు తేలనుంది. 'సుప్రీం' తీర్పుపై ఆ ఎమ్మెల్యేలతో పాటు, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. రేపు ఉదయమే తీర్పు వచ్చే అవకాశముంది.

## నేడు 'కాళేశ్వరం' కమిషన్ నివేదిక



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై విచారణ నిర్వహించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. నివేదిక తీసుకునేందుకు గురువారం ఉదయం 9 గంటలకు తమ కార్యాలయానికి రావాలని నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాను కమిషన్ కోరింది. జస్టిస్ చంద్రఘోష్ ఆయనకు సీల్డ్ కవర్‌లో నివేదికను అందించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చి 14న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే. 115 మంది సాక్షులను విచారించిన కమిషన్ తుది నివేదికను సిద్ధం చేసింది.

## పీహెచ్ సీ సెంటర్ లలో మౌలిక వసతులు కల్పించాలి

### అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు



మేడ్చల్ /మల్కాజిగిరి, జిల్లా ప్రతినిధి,: 24 గంటలు వైద్య సేవలు అందించే పీహెచ్ సీ సెంటర్లకి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కీసర మండలంలోని పిహెచ్ సీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎన్ని ఓపి కేసులు ఉంటాయి..? ఎన్ని ప్రసవాలు జరుగు తాయని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని అడిగారు. ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ ఆసుపత్రి కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ ను, మెడిసన్ రూమ్ ను, ఆసుపత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు. వర్షం నీరు కురిసి గోడలు నిమ్మ రావడంతో తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన మరమ్మత్తులు సంబంధించిన ప్రతిపాదనలు తనకు వెంటనే పంపాలని మెడికల్ ఆఫీసర్ కు, కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటన లో డిఎంఅండ్ హెచ్ ఓ ఉమాగౌరీ, ఆర్ డిఓ ఉపేందర్ రెడ్డి, కీసర ఎమ్మార్వో అశోక్, మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ కు గురైన బాధితుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు, రూ 15000 ఆర్థిక సహాయం అందజేత



మల్కాజిగిరి, : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రో హిత్ ఆదేశాల మేరకు విద్యుత్ ఘాతానికి గురై చికిత్స పొందుతున్న ఓ బాధితుడికి, కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వినాయక్ నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జయంతి కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై గాయల పాలైనాడు. మంగళవారం నాగరాజు , బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం రూ 15,000 ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిఒక్క కార్యకర్తకు మైనంపల్లి హన్మంతన్న ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యక్షంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. మైనంపల్లి హన్మంతన్న స్ఫూర్తితో మానవ సేవే మాధవ సేవ అంటూ నేను చేసే ప్రతి సేవ ఆ వెంకటేశ్వర స్వామే నా చేత చేయిస్తున్నాడని నమ్ముతూ ముందుకు వెళుతున్నానని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.